

అనుదినం జనస్వరం
ఉమ్మడి నల్లగొండ జిల్లా
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ADVT Feature

పేజీలు : 8 | మంగళవారం 15, ఆగష్టు 2023 | ప్రత్యేక అనుబంధం

జెండాను గుండెల్లో ఎగరేద్దాం



వందల సంవత్సరాల బానిస సంకెళ్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది

మిగతా 2లో



నేడు కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి


నవతెలంగాణ -భువనగిరిరూరల్

నేడుస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో వేడుకలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ॰ ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందన స్వీకారం, 11.15 గంటలకు ముఖ్య అతిధి ప్రసంగం, 11.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 12.00 గంటలకు ఆస్తుల పంపిణీ, 12.30 గంటలకు ప్రశంసా పత్రాల ప్రదానం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

గమ్యం చేరేందుకు...

(స్వాతంత్ర్యానంతరం భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం)

చాలా సంవత్సరాల క్రితం గమ్యం చేరడానకి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను గణనీయంగా పూర్తిచేసే సమయం వచ్చింది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం కొత్త జీవితంలోకి, స్వేచ్ఛలోకి మేల్కొంటోంది. ఈ రోజు మనం కష్టాల కాలాన్ని ముగించాం, దీంతో భారతదేశం మళ్లీ తనను తాను కనుగొంటుంది. ఈ రోజు మన దేశం జరుపుకునే విజయం ఒక అడుగు మాత్రమే, ఎదురుచూసే గొప్ప విజయాల గమ్యంలో ఇది మనకు ఒక అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు సవాళ్లను స్వీకరించడానికి మనం తగినంత ధైర్యంగా, అవగాహనతో ఉన్నామా?



స్వేచ్ఛ, అధికారంతో బాధ్యత కూడా వస్తుంది. భారతదేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సార్వభౌమాధికార సంస్థ అయిన ఈ అసెంబ్లీపై ఆ బాధ్యత ఉంది. స్వాతంత్ర్యం రాకముందే ప్రసవ వేదనలన్నింటినీ భరించాం, ఆ దుఃఖాన్ని తలచుకుంటే గుండె బరువెక్కుతుంది. ఆ కష్టాల్లో కొన్ని ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ గతం ముగిసింది. భవిష్యత్తు మనముందు సిద్ధంగా ఉంది. ఆ భవిష్యత్తు సౌలభ్యం లేదా విశ్రాంతికి సంబంధించినది కాదు, ఎడతెగని కృషితో కూడినది. అలా చేయగలిగినప్పుడు మాత్రమే మనం తరచుగా తీసుకున్న ప్రతిజ్ఞలను, తీసుకోబోయే ప్రతిజ్ఞలను నెరవేర్చగలం. భారత దేశానికి సేవ అంటే, కష్టాలు అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజల సేవ. దీని అర్థం పేదరికం, అజ్ఞానాన్ని రూపుమాపటం. వ్యాధులను, అసమానతలను అంతం చేయడం.

మన తరంలోని గొప్ప వ్యక్తుల ఆశయం భారత ప్రజల కన్నీటిని తుడవడం. ఆ లక్ష్యం మనకు పెద్దదే కావచ్చు, కానీ కన్నీళ్లు, బాధలు ఉన్నంత కాలం మన పని ఆగదు. మన కలలకు వాస్తవికతను అందించడానికి మనం శ్రమించాలి. ఆ కలలు భారతదేశం కోసం మాత్రమే కాదు, ప్రపంచం కోసం కూడా. ఎందుకంటే అన్ని దేశాలు, ప్రజలు ఈ రోజు చాలా దగ్గరగా ముడిపడి ఉన్నారు. వారిలో ఎవరూ విడిగా జీవించలేరు. శాంతి, స్వేచ్ఛ, శ్రేయస్సు ఇవన్నీ విభజించలేనివి. ప్రపంచం శకలాలుగా విభజించబడితే అది ముప్పే అని భావించాలి.

భారతదేశ ప్రజల ప్రతినిధులుగా ఉన్న మాతో, ఈ గొప్ప ప్రయత్నంలో విశ్వాసంతో చేతులు కలపాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎట్టకేలకు నిర్ణీత రోజు రానే వచ్చింది. సుదీర్ఘ నిద్ర, పోరాటం తర్వాత, భారతదేశం మేల్కొని, కీలకమైనదిగా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా మళ్లీ నిలబడిన రోజు. గతం తాలూకు జ్ఞాపకాలు ఇప్పటికీ ఏదో ఒక కొలమానంలో మనకు అంటిపెట్టుకుని ఉంటాయి. అయితే మన ప్రతిజ్ఞలను నెరవేర్చడానికి ముందు మనం చాలా చేయాల్సి ఉంటుంది.

ఈ క్షణం భారతదేశంలోని మనకు, మొత్తం ఆసియాకు, ప్రపంచానికి మధుర క్షణం. ఒక కొత్త నక్షత్రం ఉదయించింది. తూర్పున స్వేచ్ఛ, ఒక కొత్త ఆశ ఉనికిలోకి వచ్చింది. దీర్ఘకాలంగా కోరుకుంటున్న స్వేచ్ఛ సాకారమవుతున్న క్షణం. ఈ నక్షత్రం ఎప్పటికీ అస్తమించరాదు, ఆ ఆశలు ఎప్పుడూ వమ్ము కాకూడదు! మేఘాలు మమ్మల్ని చుట్టుముట్టినప్పటికీ, మనలో చాలా మంది ప్రజలు దుఃఖంతో, కష్టమైన సమస్యలు చుట్టుముట్టి బాధలు పడుతున్నప్పటికీ, ఈ స్వాతంత్ర్యానికి మేము సంతోషిస్తున్నాం. కానీ స్వేచ్ఛ బాధ్యతలనూ భారాలనూ తెస్తుంది కాబట్టి... మనం వాటిని స్వతంత్రతా భావమున్న, క్రమశిక్షణ గల వ్యక్తుల స్ఫూర్తితో నిర్వర్తించాలి.

ఈ రోజున మన మొదటి ఆలోచనలు ఈ స్వేచ్ఛ యొక్క రూపశిల్పి, మన జాతిపిత వైపు వెళ్తాయి. భారతదేశ గత స్ఫూర్తిని మూర్తీభవిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని పట్టుకుని, మన చుట్టూ ఉన్న చీకటిని వారు పారద్రోలి, వెలుగుని ప్రసరించారు. మనమే కాదు భవిష్యత్ తరాలు కూడా వారి సందేశాన్ని గుర్తుంచుకుంటాయి. ఈ దేశపు గొప్ప పుత్రుని అద్భుతమైన విశ్వాసం, బలం, ధైర్యం, వినయాన్ని తమ హృదయాలలో ముద్ర వేసుకుంటాయి.

ఈ స్వాతంత్ర్య సంబరాలలో ప్రస్తుతం సంతోషంగా పాలుపంచుకోలేని, రాజకీయ హద్దుల వల్ల మనతో దూరంగా ఉన్న మన సోదర సోదరీమణుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారు మనవారు, మంచి, చెడులలో మనతోనే ఉండిపోతారు. వారి మంచి చెడులలో మనం ఎప్పటికీ భాగస్వాములమే. భవిష్యత్తు మనల్ని పిలుస్తోంది. మనం ఎక్కడికి వెళ్తాం? మన ప్రయత్నం ఏమిటి? భారతదేశంలోని సామాన్యులకు, రైతులకు, కార్మికులకు స్వేచ్ఛ, అవకాశాలను కల్పించడం, పేదరికం, అజ్ఞానం, వ్యాధులను అంతం చేయడం, సంపన్న, ప్రజాస్వామ్య, ప్రగతిశీల దేశాన్ని నిర్మించడం, ప్రతి పురుషుడు, స్త్రీకి న్యాయం అందించడం. చక్కని జీవితాన్ని కల్పించే సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్థలను సృష్టించడం. మనం మున్ముందు చాలా కష్టపడాల్సి ఉంది. మన ప్రతిజ్ఞ నెరవేరేవరకు, దేశ ప్రజలందరికీ మనం కోరుకున్నట్లు జరిగే వరకు మనలో ఎవరికీ విశ్రాంతి లేదు.

మనం ఈ గొప్ప దేశపు పౌరులం. దేశ పురోగతి కోసం ధైర్యంతో, ఆ ఉన్నత ప్రమాణాలకి అనుగుణంగా జీవించాలి. మనమందరం ఏ మతానికి చెందినవారమైనప్పటికీ, సమాన హక్కులు, అధికారాలు, బాధ్యతలు కలిగిన భారతదేశపు పౌరులం. మనం మతతత్వాన్ని లేదా సంకుచిత మనస్తత్వాన్ని ప్రోత్సహించరాదు. ఎందుకంటే సంకుచిత స్వభావం, ఆలోచనలు కలిగిన వ్యక్తులు ఉన్న ఏ దేశమూ గొప్పది కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలకు, ఆయా దేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కొనసాగడంలో వారితో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మనకు ఎంతో ఇష్టమైన, ప్రాచీనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన మన మాతృభూమికి గౌరవప్రదమైన వందనాలర్పిస్తున్నాం. దేశ సేవకు పునరంకితం అవుతామని తెలియచేస్తున్నాం.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...

వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

సిహెచ్. ఆర్‌కెరెడ్డి

పండగ అంటే జరుపుకునేది, ప్రదర్శించేది కాదు..

"హర్ గర్ తిరంగా" పేరున దేశంలో జరుగుతున్న హడావిడి అంతా ఇంతా కాదు. హర్ గర్ తిరంగా అంటే ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలి అని అర్థం. జాతీయ జెండాను ఎగురవేయాలి అన్నంతవరకు సరే కానీ ఆ జెండాను ఎగరవేయడానికి వున్న నియమ నిబంధనలు, వాటిని ఎలా పాటించాలి అన్న అంశాలను ప్రజలకు గైడ్ చేయకుండా, ప్రతి ఇంటి పైన జెండా ఎగురవేయండి అని చెప్పడంలో జెండాకు గౌరవం ఇప్పించడం కన్నా చెప్పిన వారి మాటలకు గుర్తింపు ఇప్పించుకోవడమే ప్రధానంగా కనిపిస్తున్నది. ఒక్కసారిగా అడిగితే ఎన్నుకోబడిన చాలామంది ప్రజా ప్రతినిధులలో కూడా జెండా రంగుల్లో వరుసక్రమంగాని, అవరోహణ ఆరోహణ క్రమంలో రంగులను గాని చెప్పడం అసాధ్యమే! అలాంటప్పుడు పల్లెల్లో నివసించే వాళ్ళు, ఎప్పుడో స్కూల్ చదువులు మానేసి పట్టణాల్లో అసంఘటిత రంగంలో పనిచేసే వాళ్ళందరూ ఈ జెండాను ఎగరేసే క్రమంలో తప్పులు చేసే అవకాశం ఉన్నదా లేదా? జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేస్తే నేరం. జెండా కర్రకు పైభాగం వరకు చేర్చకుండా ఎగరేస్తే అది సంతాపానికి సూచకం(అవనతం). ఇలాంటి అనుకోని పొరపాట్లు జరిగితే వాటిని సోషల్ మీడియాలో ఫోటోలు తీసి ప్రచారంలో పెడితే తెలిసో తెలియక చేసిన అలాంటి తప్పుల పైన ఎంతోమందిని శిక్షించాల్సి రావచ్చు. ఇలాంటి పని చేసే అవకాశం సరాసరి ప్రభుత్వమే ఇచ్చింది అని అంతర్జాతీయ సమాజము నిందించే అవకాశం ఉన్నది.



పాఠశాలల్లో ప్రతిరోజు జాతీయ గీతాన్ని ఆలపించడం, కనీసం రెండుసార్లు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ఒక ఆనవాయితీ మాత్రమే కాదు తప్పనిసరి. అది సరైనదే. ఎందుకంటే బాల్యంలో ప్రతి ఒక్కరూ ఆ రకమైన దేశభక్తిని అలవర్చుకోవడం అవసరం. పెద్దయ్యాక కూడా జనగణమన పాడడానికి ఎవరూ సంకోచించరు, పాడుతున్నంత సేపు అందరూ పరవశించిపోతారు. విద్యాభ్యాసం అయిన తర్వాత ఏదో ఒక ఉపాధిలో స్థిరపడ్డాక క్రమం తప్పకుండా జాతీయ గీతాన్ని ఆలపించడం గానీ, జెండా వందనం చేయడం గానీ జరగదు. అలాంటి వాళ్ళని ఉన్నఫళంగా జండా ఎగరవేయండి ఇంటి పైన అంటే అది ఇబ్బందికరమైన పరిస్థితే! ఇంకో సమస్య ఏమంటే ఏదో ఒక కారణం వలన అనగా ఇంట్లోని అశుభం వల్లనో లేదా తెలియకపోవడం వల్లనో లేదా సరిగ్గా ఎగరేస్తామో లేదోననే భయం వల్లనో తమ ఇంటిపై జెండా ఎగరవేయకుంటే దానిని కూడా సమస్యాత్మకంగా మలిచే అల్లరి మొక్కలు లేవనగలమా? నివాస కాలనీల్లో ఘర్షణకు ఇది తావీయదా? ఈ అతి జాతీయ భావనల వల్ల జెండా ఎగరేయడమే కాదు ఎంత పెద్ద జెండా ఎగరేస్తే అంతా ఎక్కువ దేశభక్తి ఉన్నట్లుగా అనేకమంది అత్యుత్సాహపడుతుంటారు. అనేక చోట్ల పెద్ద పెద్ద జాతీయ జెండాలను తయారుచేసి ప్రదర్శిస్తారు ఆ తర్వాత రోజు ఆ జెండా వస్త్రము ఏమైందో ఎవరికీ తెలియదు. కొందరు ఉత్సాహవంతులు జాతీయ జెండాలను జేబుకు పెట్టుకునేలా సప్లై చేస్తారు. జెండా వందనం అయిన తర్వాత రోడ్డుపైన అట్లాంటి జెండాలన్నీ పడి వాటిపైన వాహనాలు మనుషులు తిరుగుతుంటారు. ఇది జాతీయ జెండాకు గౌరవంగా మనం భావించవచ్చా? గతంలో కొందరు అత్యుత్సాహకులు జాతీయ జెండా రంగుల్లో కేకు కట్ చేసినందుకు జాతీయ జెండా రంగున్న చీరను ధరించినందుకు చట్టరీత్యా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు మనం చూశాం. ఇప్పుడు కూడా జాతీయ జెండా రంగుల్లో టీషర్టు మరియు ఇతర వస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇది అంత ప్రోత్సహించదగినది కాదు. ఎందుకంటే జాతీయ జెండా రంగుల వరుస క్రమము ఎట్టి పరిస్థితుల్లోనూ మారకూడదు. దాని కొలతల్లోనూ మార్పు రాకూడదు. మనిషి సైజును బట్టి వస్త్రాలు ధరిస్తే అది జాతీయ జెండాకు అగౌరవం కూడా. సినిమా థియేటర్లలో జాతీయగీతం ఆలపించాలని చట్టం చేశారు. కొన్నాళ్ల తర్వాత దానిని ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు కొన్ని హాళ్ళల్లో జాతీయ గీతాలాపన జరుగుతున్నది కొన్ని చోట్ల జరగడం లేదు. థియేటర్లలో జాతీయ గీతాలాపన సందర్భంగా అందరూ లేచి నిలబడాలి కానీ కొందరు పాటిస్తున్నారు కొందరు పాటించడం లేదు. ఈ క్రమంలో అనేక చోట్ల వాగ్వాదాలు చట్టపరమైన చిక్కులు ఏర్పడ్డాయి. ఇలాంటి పోకడలన్నీ దేశభక్తిని జాతీయ భావాన్ని అందరిలో పెంపొందిస్తాయని అనుకోవడం అంత సరైంది కాదు.

ఈరోజుల్లో పండగలన్నీ ఇంట్లో నుండి వీధుల్లోకి వచ్చాయి. అనగా ఇంటిలో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాల్సిన వాటిని, వీధిలో ప్రదర్శిస్తూ తమ ఆర్థిక, భావోద్వేగ బలానికి ప్రతీకగా మారుతున్నాయి. ఓ నాలుగు దశాబ్దాల క్రితం వరకు వినాయకుని పండుగ ఇంటికే పరిమితమై ఉండేది. కాలక్రమేనా ఊరికొక వినాయకుడు వెలిశాడు, ఆ తర్వాత వీధికొక్కటి, ఆ తర్వాత మూలకు ఒకటి. గౌరవంగా ఊరేగింపు చేసి నీటిలో నిమజ్జనం చేయాల్సిన వినాయక విగ్రహాన్ని విపరీతమైన శబ్ద వాయిద్యాలతో ఊరేగించి పోటాపోటీ నిమజ్జనమే నిజమైన భక్తిగా మార్చారు. వినాయక నిమజ్జనం తో పాటు ఓ దశాబ్ద కాలం కింద మొదలైన దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టలు, అర్ధ దశాబ్ద కాలం కింద మొదలైన హనుమజ్జయంతి ఊరేగింపులు ఇవే కోవలోకి చేరుతున్నాయి. వీటన్నిటిలో భక్తి ఉందా లేక బల ప్రదర్శన ఉందా, భావోద్వేగం ఉందా ఎవరికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి. పెళ్లయిన కొత్త జంటను మేర్నె లేదా భారాత్ వంటి పేర్లతో ఊరేగించి బొడ్రాయి దగ్గర పూజలు చేయించి ఊరంతా పరిచయం చేస్తూ సంబరం చేసుకునేవారు. అలాంటి మనుషుల మధ్య సంబంధాల పెంపుదల కోసం జరిగే ఊరేగింపులను కన్నా ఉత్సవ విగ్రహాలనుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామా! ఆలోచించుకోవాలి.

నిజానికి భారత స్వేచ్ఛా స్వాతంత్ర్యలను బలిగొన్న ఆనాటి ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకంగా, ఆనాటి సంస్థానాధీశుల దాష్టీకాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర దినోత్సవము అధికారికంగా నిర్వహించాలి. ఆనాటి ఆంగ్లేయుల పాలనలోని లోపాలను ఎత్తిచూపకుండా, ఆనాటి సంస్థానాధీశుల బలవంతాలను వ్యతిరేకించకుండా కేవలం అతి జాతీయతా భావంతో జండా ప్రదర్శన చేయడం సందర్భోచితం కాదు. భారత స్వాతంత్ర్య గ్రామంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రాణాలర్పించిన అశేష అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రభుత్వం అధికారిక లాంఛనసలతో జరపడం అవసరం. దీనిని మించి.. నెరవేరని స్వాతంత్ర్య లక్ష్యాలను మరొక్కసారి నెమరు వేసుకుని, వాటి సాధనకు పునరంకితమవుతామన్న ప్రతిజ్ఞ తీసుకోవడం నిజమైన స్వాతంత్ర దినోత్సవ సంబరం.

జి. తిరుపతయ్య

జెండా పండగ రోజు సగటు మనిషి ఆలోచనలు

సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్థమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్థం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?

స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని నాయకులకు ఏం అర్థమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే !

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను



ఆధునీకరిస్తున్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుపుతోంది. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.

మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసిపోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం !

అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. అందుకు కారణం పథకాలను రూపొంచేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాం. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము. కొన్ని రోజుల్లో రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజులు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయినసారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం. ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేండ్లు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేండ్లు నోటికి తాళం వేసుకోవాల్సిందే !

మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండవాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడుతుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

గుమ్మడిదల రంగారావు
(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)

జిల్లాలోనే జాతీయ జెండాకు రూపకల్పన

భారత స్వాతంత్ర్య పోరాట ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరిలో చేతిలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అదేవిధంగా ఉద్యమానికి ఊపిరిపోసింది. స్వాతంత్ర్య పోరులో కీలకంగా మారిన జాతీయ జెండా కు ప్రాణం పోసుకుంది మాత్రం సూర్యాపేట జిల్లాలోనే. జిల్లాలోని నడిగూడెం లో జమీందారు రాజా బహుదూర్ నాయిని వెంకట రంగారావు కోటలో త్రివర్ణ పతాకం రూపుదిద్దుకుంది. దీనిని పింగళి వెంకయ్య రూపొందించారు. మచిలీపట్నం సమీపంలోని పెనుమర్రు గ్రామానికి చెందిన వెంకయ్య 1876 ఆగస్టు రెండో తేదీన హనుమంతు నాయుడు, వెంకట రత్నమ్మ దంపతులకు జన్మించినారు. 1910 లో అమెరికాలోని భావిస్టన్ లో పింగళి వెంకయ్య, రాజా నాయిని వెంకట రంగారావులు కలిసి ఒకే చోట చదువుకున్నారు. పింగళి వెంకయ్య వ్యవసాయం పై రంగారావు ఎల్ఎల్బి లో ఇక్కడే పట్టభద్రులయ్యారు. నాడు రాజా రంగారావు అప్పటి కష్ణాజిల్లా నందిగామ





తాలూకా మునగాల పరగణాను పాలిస్తున్నారు. పింగళికి వ్యవసాయంలో ప్రావీణ్యం ఉండడంతో ఈ పరగణలో పత్తి పంట సాగు విస్తరణ కోసం రాజా రంగారావు 19 23 లో కొద్ది నెలలపాటు తన ఆస్థానంలో వ్యవసాయ అధికారి గా వెంకయ్యను నియమించుకున్నారు. 19 23 లో స్వాతంత్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. జాతిపిత మహాత్మాగాంధీ అంటే పింగళి వెంకయ్య కు చాలా అభిమానం. రాజా వద్ద విధులు నిర్వహిస్తూనే స్వాతంత్రోద్యమంలో పింగళి పాల్గొనేవారు. అనేకసార్లు గాంధీజీని కలిసేవారు. ఈ సందర్భంగా పలుమార్లు మన జాతికి జాతీయ జెండా కావాలని గాంధీజీ అడగడంతో 1926 లో పింగళి వెంకయ్య మూడు రంగాలతో ఒక పథకాన్ని రూపొందించారు. కాషాయరంగు ఉద్యమస్ఫూర్తి కోసమని తెలుపు శాంతికి నిలయంగా ఆకుపచ్చని రంగు దేశం నిత్యం పచ్చని పైరులతో ఉండాలనే లక్ష్యంతో ఆయన జాతీయ పతాకాన్ని రూపొందించారు. రంగుల మధ్యలో గాంధీజీ నూలు వడుకుతున్న రాట్నం, పథకాన్ని ,జాతీయ జెండాను రూపొందించారు. 1926లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని గాంధీకి చూపించారు. అప్పటికే దేశం నలుమూలల నుండి 16 నమూనాలు గాంధీజీ వద్దకు చేరుకున్నాయి. ఈ క్రమంలో పింగళి వెంకయ్య రూపొందించిన జెండాలో మధ్యన ఉన్న రాట్నాన్ని తొలగించాలని గాంధీ సూచించారు. దీంతో పింగళి వెంకయ్య మధ్యలో ఉన్న రాట్నాని తొలగించి ఆ ప్రాంతంలో అశోక చక్రాన్ని చేర్చి గాంధీజీ కి చూపడంతో ఆయన దీనిని ఖరారు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ జెండాను పట్టుకుని ఉద్యమకారులు ఉద్యమాన్ని చేశారు. జాతీయ పతాకం మన జిల్లాలోనే ప్రాణం పోసుకోవడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టంగా పలువురు భావిస్తున్నారు.

- జహంగీర్, రిపోర్టర్.

పంద్రాగస్టు దేశం జరుపుకునే పండుగ

నవతెలంగాణ- భువనగిరి

పంద్రాగస్ట్(ఆగస్టు 15)ప్రతి భారతీయుడికి పండుగే. దేశం మొత్తం జరుగుపుకునే పండుగ స్వాతంత్ర్య దినోత్సవం. ఎంతో మంది త్యాగాల ఫలితం ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వతంత్రం. బ్రిటీష్ సంకెళ్లను తెంచుకుని భారత ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటూ స్వతంత్రభారతావనిగా వెలసిన చారిత్రాత్మక రోజు. బ్రిటిష్ పాలనకు ముగింపు పలుకుతూ భారత దేశ చరిత్రలో కొత్త శకానికి నాంది పలికింది.

బ్రిటిష్ వలస పాలనకు విముక్తి

బ్రిటిష్ వలస పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం పొందిన గుర్తుగా భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశాన్ని 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ ఆధిపత్యం ముగిసిన రోజు ప్రాముఖ్యతకు గుర్తింపుగా పండుగ జరుపుకుంటాం. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినంగా స్వాతంత్ర్యదినంగా ఆవిర్భవించింది. ఆ రోజు భారతదేశానికి జాతీయ సెలవుదినం. ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితంగా దక్కిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఎలా జరుపుకుంటారో చూడండి.

స్వాతంత్ర్య దినోత్సవం చరిత్ర

ఆగష్టు 15, 1947న భారతదేశం మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసి, భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా అధికారికంగా ప్రకటించారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాంటి అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు, అనేక మంది నాయకులు చేసిన అవిశ్రాంత పోరాటం, అహింసా ప్రతిఘటన, త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యత

స్వయం పాలన, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, కొత్త శకానికి ప్రతీకగా స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహిస్తారు. ఇందులో ప్రతి భారతీయుడికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇది భారత్ భవిష్యత్తు, భారతీయ ప్రజల స్వేచ్ఛను సూచిస్తుంది.

ఆగస్టు 15న ఎందుకు జరుపుకుంటారు?

ఆగస్టు 15, 1947 భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చిన తేదీ. ఈ చట్టం భారత ప్రజలచే ఎన్నుకోబడిన భారత రాజ్యాంగసభకు శాసన సార్వభౌమాధికారాన్ని బదిలీ చేసింది. భారత స్వాతంత్ర్య చట్టం జూలై 18, 1947న బ్రిటీష్ పార్లమెంటుచే ఆమోదించబడింది. అనేక సంవత్సరాల పోరాటం ఫలితంగా భారతావనికి స్వాతంత్ర్యం కల్పిస్తూ ఈ చట్టం వచ్చింది. ఇది ఒక చారిత్రక ఘట్టం. బ్రిటిష్ పాలనకు ఇండియాలో ముగింపు పలుకుతూ దేశంలో కొత్త శకానికి నాంది పలికింది.

భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

స్వాతంత్ర్యదినం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతాయి. పాఠశా .లలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలు, కవాతులు, జెండా ఎగురవేత వేడుకలలో పాల్గొంటారు. ప్రధాన మంత్రి ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు, దేశం యొక్క పురోగతి మరియు లక్ష్యాలను ప్రతిబింబిస్తారు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భగా గుర్తొచ్చే కొన్ని అంశాలు

జెండా ఎరగవేయడం. విద్యార్థులు, రక్షణ దళాల పరేడ్. సాంస్కృతిక కార్యక్రమాలు. నేతలు, ప్రముఖల ప్రసంగాలు. స్వీట్లు, పండ్లు పంపిణీ. దీపాలు వెలిగించడం.దేశభక్తి గీతాలు ఆలపించడం. దేశభక్తి సినిమాలు చూడడం. కుటుంబం, స్నేహితులతో సమయం గడపడం . ప్రతి భారతీయుడికి స్వాతంత్ర్య దినోత్సవం ప్రత్యేకం. ఇది మన దేశం సాధించిన విజయాలకు గర్వించదగిన రోజు. మనమందరం ఈ రోజును ఆనందంగా గొప్పగా జరుపుకుందాం. మంచి భవిష్యత్తును నిర్మించడానికి కలిసి పని చేద్దాం..



ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే పుణ్య దంపతులు

నవతెలంగాణ-చిట్యాల

మా దైవ సమానులుమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి - కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కష్టాల్లో ఉన్న వారి కష్టాలు తీర్చే కరువైపుణమయులు. ఎంతోమంది పేదలకు,మహిళలకు, విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు కల్పించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు , నల్గొండను సుందరవణంగా మార్చి, ఉదయ సముద్రంనకు సీఎం కేసీఆర్ తో ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టును పూర్తి చేయించి నకరికల్లు నియోజకవర్గంలో నాలుగు మండలాలను సస్యశ్యామలం చేసి రైతుల గుండెల్లో నిలిచిన మంత్రి జగదీష్ రెడ్డి.అదే విధంగా సూర్యాపేట పట్టణంలో సద్దలచెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా అనిపించేలా పట్టణ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు. మంత్రి జగదీష్ రెడ్డి కృషి పలితం సూర్యాపేట,నల్లగొండ జిల్లాలకు రెండు మెడికల్ కళాశాలలు వచ్చినాయి.. వేల కోట్లతో యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ పూర్తి కావొస్తోంది, బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం మంత్రి జగదీశ్ రెడ్డి కృషితో పూర్తి అయ్యి ఇటీవలే ట్రయల్ రన్ కూడా పూర్తి అయ్యింది.ఉమ్మడి నల్లగొండ జిల్లా ను అన్ని రంగాల్లో అభవృద్ధి చేసిన ఘనత మంత్రి వర్యులు జగదీష్ రెడ్డీ కే దక్కింది.మంత్రి జగదీశ్‌రెడ్డి - సునీత రెడ్డి పుణ్య దంపతులు ఇలాంటి వివాహ వార్షకోత్సవ శుభాకాంక్షలు జరుపుకోవాలని తెలంగాణ ఉద్యమనాయకులు కునూరు సంజయ్ దాస్ గౌడ్ -సాత్విక గౌడ్ ఆకాంక్షించారు.

భారత రాజ్యాంగ విలువలు - కమ్యూనిస్టుల పాత్ర

స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపొందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడుతోంది. ఆనాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అనేక చర్చలు, మేధోమధనం జరిపి రాజ్యాంగాన్ని రూపొందించింది.



ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదమేర్పడింది. వాస్తవానికి రాజ్యాంగ రూపకల్పన సమయంలోనే వివిధ పార్టీలు అభిప్రాయాలు చెప్పే సందర్భంలో ఆనాటి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు 'కొత్తగా రాజ్యాంగ రచన అవసరం లేదనీ, మనుధర్మశాస్త్రాన్నే మన రాజ్యాంగంగా ప్రకటించాలని' చెప్పిన విషయాన్ని మనం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆనాటి నుండి కూడా ఆ పార్టీ రాజ్యాంగంలో ఉన్న మౌలిక విలువలను, దాని లౌకిక స్వభావాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో, ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపై దాడి తీవ్రమైంది. రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయి. వాటిని సవాల్ చేస్తే కోర్టులు విచారించే పరిస్థితి లేదు. రాజ్యాంగ స్వతంత్ర సంస్థలైన రిజర్వ్‌బ్యాంక్, కాగ్, ఈడీ, సీబీఐ తదితర సంస్థలన్నీ రాజకీయ వత్తిడిలకులోనై పాలకులకు జీహుజూర్ అనే పరిస్థితిలు దాపురించాయి. మన రాజ్యాంగం బూర్జువా- భూస్వామ్య పాలనకు అనువైన రాజ్యాంగమే. అందులో సందేహంలేదు. రాజ్యాంగ లక్ష్యంగా ఉన్న సోషలిస్టు సమాజాన్ని ఆవిష్కరించాలంటే ఈ రాజ్యాంగం స్థానంలో మరింత పురోగామి భావాలతో నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి పర్చుకోవల్సి ఉంటుంది. కానీ ఇప్పుడున్న రాజ్యాంగమే ప్రమాదంలో పడుతున్న సందర్భం ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస బూర్జువా ప్రజాస్వామ్య విలువలు కూడా నాశనమైతే మన ప్రజలు మరింత దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల ప్రస్తుత రాజ్యాంగాన్ని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన దేశభక్తియుత కర్తవ్యం మనందరిపైన ఉంది.

రాజ్యాంగ మౌలిక విలువలు

మన దేశ ఆధునికతకు పునాదిగా మన రాజ్యాంగం ఉంది. అనేక అభ్యుదయ, పురోగామి లక్ష్యాలు, విధులు, భాధ్యతలు అందులో చెప్పబడ్డాయి. మొత్తం రాజ్యాంగ ముఖ్యమైన సారాంశంగా నాలుగు అంశాలు మనం చెప్పవచ్చు. 1. లౌకిక ప్రజాసామ్యం 2. ఆర్థిక సార్వభౌమత్వం 3. సామాజిక న్యాయం 4. ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు). ఈ నాలుగింటిపైనా ప్రస్తుతం ప్రమాదకర దాడి సాగుతోంది.

1. లౌకిక ప్రజాస్వామ్యం : లౌకికత్వం అంటే అన్ని మతాలను సమానంగా చూడటం అని కాదు. మతాలను, మత సంప్రదాయాలను అనుసరించటానికి వ్యక్తులకు స్వేచ్ఛ యిస్తూనే రాజకీయాలు, ప్రభుత్వపాలన, విద్యాబోధన ఈ మూడు అంశాలను మతాలకతీతంగా నిర్వహించటం నిజమైన లౌకిక విధానం. ఎందుకంటే మన 140కోట్ల మంది ప్రజల్లో అనేక మతాలు ఉన్నాయి. ప్రజలందరికీ సంభందించిన ప్రభుత్వ పాలనగానీ, రాజకీయపార్టీ విధానాలుగానీ, విద్యా విధానంగానీ ఒక మతానికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రారంభిస్తే మిగతా ప్రజలు ఈ దేశాన్ని తమదిగా భావించలేరు. ఇప్పటికే ప్రజాస్వామ్యంలో కీలకమైన వాక్సభాపత్రికా స్వాతంత్ర్యాలు మృగ్యమవుతున్నాయి. పేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు పెట్టినా రాజద్రోహంగా కేసులు వస్తున్నాయి. ప్రభుత్వాన్ని 'అసమర్థ ప్రభుత్వం' అని విమర్శించటం కూడా నేరమని నిర్ధారించిన మన కేంద్ర ప్రభుత్వం ఇంకా రాజ్యాంగ విలువైన ప్రజాదస్వామ్యాన్ని పాటిస్తున్నదని ఎవరైనా భావించగలరా? ఆ విధంగా దేశ ఐక్యత, సమైక్యతలకు ప్రమాదం పెరుగుతోందని, ప్రజాస్వామ్యం ఉరికంభానికి ఎక్కించబడుతోందని మనం గమనించాలి.

2. ఆర్థిక సార్వభౌమత్వం : మన దేశంలోని ప్రజల అవసరాలన్నింటిలో... ఆహారం, బట్టలు, మందులు, ఇతర అనేక పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తు, సేవలలో ఏ విదేశస్తులపైనా ఆధారపడకుండా మనమే స్వయం సమృద్ధి సాధించటం ఆర్థిక సార్వభౌమత్వం. అలాగే ప్రతి వ్యక్తి, కుటుంబమూ ఆ విధంగా ఎదగటం సోషలిస్టు విధానం. ఈ లక్ష్యాలు సాధించటానికి సాతంత్ర్యానంతరం కొంత కృషి జరిగి ఫలితాలు సాధించాము. కానీ 1990 నుండి సరళీకరణ విధానాలతో ఈ క్రమానికి గండి పడింది. జాతి సంపదలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానం పైచేయి సాధించింది. బీజేపీ పాలనలో ఇది మరింత పరాకాష్టకు చేరింది. ఇప్పుడు ముఖ్యమైన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రైళు ,, విమానాలు, గనులు, అడవులు, భూమి, స్టీల్‌ప్యాక్టరీలు, భీమా సంస్థలతో సహా కార్పొరేట్ల వశం అవుతున్న తీరు మనం చూస్తున్నాం. అదికూడా తమకిష్టమైన పెట్టుబడుదారుల(క్రోనీలు - అదాని, అంబానీలు)కే మొత్తం జ్యేష్ట వాటాను కట్టబెట్టే వికృత రూపం మన ముందున్నది. ఇక ఇప్పటి వరకూ కాస్త స్వతంత్రంగా బతుకీడుస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాల గురించి ఇంకా మనం మర్చిపోలేదు కదా. ఆ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది.

3. సామాజిక న్యాయం : బీజేపీ పాలనలో తీవ్ర అన్యాయాలకు గురైన అంశాలలో 'సామాజిక న్యాయం' ఒకటి. ఈ కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి. దళితులు, మైనారిటీలపై దాడులు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఆహార అలవాట్లు, వస్త్రదారణ, యుక్తవయసులోని యువతీయువకుల హక్కులు నేరాలుగా మారిపోయాయి. భూమి, వేతనాలు, ఆత్మగౌరవం లాంటివి అంటరాని పదాలుగా మారిపోయాయి. ప్రయివేటు గుండాల దాడులు, ఖాప్ పంచాయతీలు, గ్రామీణ భూస్వామ్య రాజ్యాలు యదేచ్ఛగా వర్ధిల్లుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ చట్టాలు అమలు లేదు. నిధుల కేటాయింపు నామమాత్రమైంది.

4. ఫెడరల్ వ్యవస్థ : రాజ్యాంగంలో దేశ వైశాల్యమూ, వైవిధ్యతను దృష్టిలో ఉంచుకుని, పాలన అనేది కేంద్రంతో పాటు రాష్ట్రాల ప్రాధాన్యతతో ఉండాలని చెప్పబడింది. ఇందుకోసం ఏ అంశాలు కేంద్రం అదీనం ఉండాలి, ఏ అంశాలు రాష్ట్రం అదీనంలో ఉండాలి, ఏఏ అంశాలు ఉభయులు సంప్రదించుకోవాల్సినవి అనేది స్పష్టంగా పేర్కొనబడింది. కానీ ఈ 76 సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు, అధికారాలన్నీ క్రమేణా కుదించబడుతుండగా, నేటి బీజేపీ పాలనలో రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా, పార్లమెంటులో చర్చే లేకుండా చట్టాలను మార్చేసింది.

సంపూర్ణ స్వాతంత్యం : మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులే. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చాలా కాలం వరకు భారతీయులకు ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొన్ని హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు తప్ప బ్రిటిష్ పాలనను వ్యతిరేకించలేదు. 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 21లో జరిగిన గయ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వరాజ్యం కావాలనే తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ కాంగ్రెస్ దానిని తిరస్కరించింది. ఆ తరువాత వరుసగా జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కమ్యూనిస్టులు ఈ అంశంపై పోరాడుతూనే వచ్చారు. చివరకు 1937లో జరిగిన లాహెూర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయక తప్పలేదు.

లౌకిక ప్రజాస్వామ్యం : 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఊచకోత తరువాత బ్రిటిష్ పాలకులు విభజించి పాలించాలనే కుతంత్రాన్ని పాటిస్తూ దేశంలో పెద్దయెత్తున మత కలహాలను రెచ్చగొట్టారు. ఆ తరువాత దేశం భారత్, పాకిస్థాన్‌లుగా విడిపోవటానికి కూడా బ్రిటిష్‌వారి ఈ కుట్రలే కారణం. సువిశాల భారత దేశంలో అనేక మతాలు కలిసి ఉండాల్సిన నేపథ్యంలో లౌకిక విధానమే ప్రభుత్వ విధానంగా ఉండాలని కమ్యూనిస్టులు ఆనాటి నుండీ పోరాడుతూ వచ్చారు. ఆ విధంగా లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఒక ముఖ్యమైన విలువగా రాజ్యాంగంలో చేరింది.

ఆర్థిక సార్వభౌమత్వం: వెనకబడిన భారత ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధిగా అభివృద్ధి పర్చాలంటే పెట్టుబడిదారీ ఆదిపత్యం కాకుండా ప్రభుత్వ రంగం పాత్ర ప్రధానంగా ఉండాలనే వాదనను ఆనాడు కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి భారత పెట్టుబడిదారులు కూడా వారి ప్రయోజనాలకోసం ఈ విధానాన్నే సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో భారీ పరిశ్రమలు నెలకొల్పటానికి, రైల్వేలు, విద్యుత్తు, స్టీల్ వగైరా రంగాలలో పెట్టుబడులు పెట్టేంత ఆర్థిక శక్తి ఆనాటి పెట్టుబడిదారులకు లేకపోయింది. అందువల్ల ప్రభుత్వం రంగాన్ని అభివృద్ధి పర్చాలని వారూ కోరుకున్నారు. ఆ తరువాత కాలంలో తమ చేతుల్లో భారీగా పెట్టుబడి పోగుబడ్డాక ఆ ప్రభుత్వ రంగాన్ని కాజేయటానికి తెగబడ్డారు.

సామాజిక న్యాయం : స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది పెట్టుబడిదారీ వర్గమే అయినా ఆ పోరాటంలో విశాల ప్రజానీకాన్ని



సమీకరించే ఎజండాను ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో నడిచాయి. తెలంగాణలో భూమి, వెట్టి చాకిరీ సమస్యలపై సాగిన సాయుధ రైతాంగ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్ర వాయిలార్ పోరాటం, బెంగాల్‌లో జరిగిన తెభాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీ పోరాటాలు స్వాతంత్ర పోరాటంలో మహెూజ్వల ఘట్టాలు. బొంబాయి కేంద్రంగా కార్మికోద్యమం పెద్దయెత్తున రంగంలోకి వచ్చింది. సామాన్య ప్రజలందరూ సామాజిక సమస్యలపై ఉవ్వెత్తున కదిలిన ఈ పోరాటాలన్నీ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగాయి.

ఫెడరల్ వ్యవస్థ : స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పటి రాష్ట్రాలు లేవు. ఆనాటికి బాంబే, మద్రాస్, కలకత్తా వగైరా కేంద్రాలుగా ప్రెసిడెన్సీలు ఉండేవి. అనేక భాషలు మాట్లాడే ప్రజలందరూ వాటిల్లో కలిసే ఉండేవారు. మన తెలంగాణ ఉన్న నిజాం సంస్థానంలో తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలోనే భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, బీహార్ ఉద్యమాలలో కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్‌పార్టీ చాలాకాలం దాకా ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. తరువాత అంగీకరించినా తాను అధికారంలోకి వచ్చాక పాటించలేదు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల హక్కులు, అధికారాల గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావన చేయబడింది. మన దేశ వైవిధ్యం రీత్యా అన్ని రాష్ట్రాలకు ఒకే అభివృద్ధి నమూనాలు సాధ్యపడవు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను బట్టి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అందువల్ల అత్యధిక అంశాలను రాష్ట్రాల పరిధిలోకి చేరుస్తూ రాజ్యాంగం రూపొందింది. కానీ కాలక్రమంలో రాష్ట్రాలను బలహీన పరుస్తూ కేంద్రంలో అధికారాలను కేంద్రీకరింపజేసే దోరణి బలపడింది. బీజేపీ పాలనలో ఈ దోరణి విపరీత స్థాయికి చేరింది.

రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే తిరగదోడుతున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవటం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు లాంటి ముఖ్యమైన రాజ్యాంగ విలువలను కాపాడుకోవటం నేటి మన కర్తవ్యం.

- తమ్మినేని వీరభద్రం

యోచన

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యాశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల



అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు .ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది ."భ్రష్టులతో"నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానంద ముందని, సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

- వేమూరి శ్రీనివాస్


అజరామరం మన స్వాతంత్ర్యం

భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అష్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్ధం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం.



అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటిష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షనూ మహాత్మా గాంధీ పెల్లుభికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో - కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీతనాన్ని, ప్రోద్బలాన్ని కోరుకున్నది.



నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించజూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది

ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది, రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరింది(210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహా పరిపాలనా సంబదిత అధికారెలుప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయనికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది.

1947లో ఆంగ్లేయుల పాలన అంతమై భారతీయుల పరిపాలన మొదలైంది. ఇదేనా స్వాతంత్ర్యం అంటే? ఒక జాతికి స్వాతంత్ర్యం అంటే తమను తాము స్థానిక భౌగోళిక సాంస్కృతిక పద్ధతుల ప్రకారం పాలించుకోవటమే కావచ్చు, కానీ సామ్రాజ్య వాదము ఈ 76 సంవత్సరాలలో అనేక రూపాలు తీసుకున్నది. సామ్యవాద పోకడలులేని ఏ రాజ్యమూ స్వేచ్ఛాయుత ప్రదేశం కాదు. సామ్రాజ్యవాద కాంక్ష వదిలిపెట్టని, పూర్తి పెట్టుబడిదారీ దేశమైన అమెరికా పౌరులకు అక్కడ ఉన్నంత స్వేచ్ఛా సమానత్వాలు, సమాన అవకాశాలు సమాన గౌరవాలు ప్రస్తుతం భారతదేశంతో సహా అనేక దేశాల్లో లేవు.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘ్హాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికలలో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెతిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైపోయింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాట్లలో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజారిటీ ప్రజల ఓట్లు పొందిన రాజకీయ సమీకరణాలు గద్దెనెక్కి పరిపాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బులకు అమ్ముడుపోయి మెజారిటీ ప్రభుత్వాలు మైనారిటీగా, మైనారిటీ ప్రభుత్వాలు మెజారిటీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యదేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. పార్లమెంటు అసెంబ్లీల ఎన్నికలన్నీ కూడా ప్రజా సమస్యలపై కాకుండా కుల మత ప్రాంతీయ విద్వేషాల ఆధారంగా జరుగుతున్నవి. సమాజ అసమానతలకు కారణం కులమేనని, దాని ప్రక్షాళనకు నడుము కట్టిన అంబేద్కర్ ఆశయం కొంతైనా సాధించగలమని భావించిన వాళ్ళకి 76 సంవత్సరాల తర్వాత అదే చేదునిజం బయటపడుతోంది. కులమే ప్రధానమై రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ, మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమిస్తున్నాయి. నాలుగవ స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్ప వలసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వందిమాగదుల్లా వంత పాడుతూ వ్యవహరిస్తున్నది. మీడియాలోని మెజారిటీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కిపెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకు ప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చెప్పేందుకు కూడా మెజారిటీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్లకాలంలో చేయని నేరాలకు జైలు పాలై నా పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది.

సర్వమత సమభావన ప్రమాదంలో ఉన్నది

భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజారిటీ అభిప్రాయానికి గౌరవాన్నీ ప్రదర్శిస్తున్న ప్రజలూ పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర భారత్ వరకు కొనసాగగలదా? సబ్కా సాథ్ సబ్కా విశ్వాస్ను గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజారిటీ మతాన్ని అవమానించినట్లేనని భావించబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబడుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనారిటీల పైన విపరీతమైన దాడులు కొనసాగుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్ళలో విషబీజాలు



వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూమత మనుగడకు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచారంలో పెట్టబడుతున్నవి. ఇట్లాంటి పోకడలను రాజ్యమే నేరుగా ప్రోత్సహిస్తున్నది. మతపరమైన ఏకీకరణ కోసం దేవుడి గుళ్ళ పేర భక్తి భావనను అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ సమాజంలో ఒక జాతి పై మరొక జాతికి వైరం విపరీతమయ్యేలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ, నివారించకుంటే, భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చి మారణహోమానికి దారి తీయవని చెప్పలేం. అభ్యుదయవాదం అంటే అసాధ్యమైనదిగా భావవాదము, భక్తివాదము అంటే ఫలితాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించ బడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.

భారత పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో తప్ప మరెందులోనూ సమానమైన వారు కారన్నది ఎంత నిజమో స్త్రీల వెనుకబాటుతనం స్వాతంత్రం సిద్ధించిన నాటి స్థాయిలోనే ఉన్నదనేది కూడా అంతే నిజం. మహిళల హక్కులను హరించడంలో మతాలన్నీ ఏకీభవిస్తున్నవి. ఆచారాలు సంప్రదాయాలు ఆధిపత్యం అనే గొలుసులతో బంధించి ధిక్కరించిన వారి భవిష్యత్తును అంతమొందించడంలో అందరూ పోటీ పడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వెనుక బడిన జాతులలో ఒకరిద్దరికి రాజ్యాంగ పదవులు ఇచ్చి, కొన్ని కమిషన్లు ఏర్పాటు చేసి అదే దళిత గిరిజనాభివృద్ధి అని ప్రకటిస్తే నిజమైన రిపబ్లిక్ ఎలా అవుతుంది. దేశ జనాభాలో ప్రతి ఏడుగురిలో ఒక ముస్లిం ఉన్నాడు. మూడు వందలకు పైగా పార్లమెంటు సభ్యులను లను కలిగి ఉన్న బీజేపీలో ఒక్క ముస్లిం ఎం.పి కూడా లేకపోవడం వారు సబ్కా సాథ్ లేరనడానికి సాక్ష్యం. ప్రపంచానికి కోవిడ్ టీకా ఇవ్వగలిగిన దేశంలో మెరుగైన వైద్యం, వంద శాతం అక్షరాస్యత, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ప్రయత్నాలతో ఆర్థిక అసమానతల తొలగింపే నేటి అత్యంత ఆవశ్యకంగా కనిపిస్తున్నా, మత సామరస్యం, స్వేచ్ఛాయుత వాతావరణం అత్యంత ప్రాధాన్యత ఈ 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నది.

జి. తిరుపతయ్య.

నవతెలంగాణ

దరఖాస్తులను పరిష్కరించాలి కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అర్జీదారులను నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ కర్ణన్ అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జే.శ్రీనివాస్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ,సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్.సి.కార్పొరేషన్, మైనార్టీ సంక్షేమ శాఖ,జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ, గృహ నిర్మాణ తదితర శాఖల కు సంబందించిన సమస్యలపై అర్జీ లు సమర్పించారు.

మాన్యువల్ స్కావెంజర్స్ విజిలెన్స్ కమిటీ సమావేశం

మాన్యువల్ స్కావెంజర్ చట్టం ప్రకారం మాన్యువల్‌గా మరుగుదొడ్లు శుభ్రంచేసే ఉపాధిని నివేధిస్తూ, భారత ప్రభుత్వం 2013 లో చట్టం తీసుకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. ఈ చట్టానికి ఎస్.సి. అభివృద్ధి శాఖ నోడల్ శాఖగా వ్యవహరిస్తుందని తెలిపారు.
పంచాయితీ రాజ్, పట్టణాభివృద్ధి శాఖలు ఈ చట్టంలో కార్యనిర్వాహక శాఖలు గా పని చేస్తాయని తెలిపారు. ఈ చట్టం అమలు పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యములో మానిటిరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యములో జిల్లా స్థాయిల, అర్డిఓ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ఈ చట్టం అమలును సమీక్షించడం జరుగు తుందని తెలిపారు. ఇన్ సానిటరీ లాట్రిన్స్ , మాన్యువల్ స్కావెంజర్స్ పై స్థానిక సంస్థలైన పురపాలక సంఘాలు , గ్రామ పంచాయితీల ద్వార సర్వే నిర్వహించి, మాన్యువల్ స్కావెంజర్స్ కు అవసరమైన పునరావాస చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్,ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.శ్రీనివాస్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్,డిపిఓ. విష్ణు వర్ధన్‌రెడ్డి, డిఅర్డిఓ కాళిందిని, పిఆర్‌ఎస్‌ఈ జి జె వి ఎన్ ప్రకాష్, అర్డ బ్ల్యూఎస్ ఈఈ ముజీబుద్దిన్ ,మున్సిపల్ కమిషనర్ లు,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి,సభ్యులు రాథోడ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లా కలెక్టరేటు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం నాడు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు పరిశీలించారు. సభా వేదిక, వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే స్టాల్స్ పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కలెక్టరేటు సూపరింటెండెంట్ ఎం నాగేశ్వరాచారి, అధికారులు పాల్గొన్నారు

భోజనశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని వెల్వర్తిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న బోజనశాల భవన నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడవేరు యాదగిరి, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, కల్కూరి రాములు, గుర్రాల రాములు,ఎడవెల్లి మల్లేశం,కల్కూరి ముత్యాలు,పరకాల కవిత,విజయలక్ష్మి వెంకట్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు సంజీవ రెడ్డిని కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-తుర్కపల్లి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు బో రెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,మోతి రాం తండా సర్పంచ్ బాణోత్ బిచ్చా నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, సీనియర్ నాయకులు పత్తి పాటి హనుమంత రావు,బో రెడ్డి హనుమంత్ రెడ్డి, నాయకులు దీ రావత్ రాజేష్ నాయక్, కోట సురేష్,బుక్యా రమేష్ నాయక్,బండారి శ్రీనివాస్,కొండ బాలకృష్ణ,పిడుగు రమేష్, ఇబ్రహీం పూర్ ఉప సర్పంచ్ మన్నెపు తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు ధీరావత్ రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో పెద్దవూర

- మండల కేంద్రంలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలు
- దుర్గందంగా పాత ఎస్సీ కాలనీ
- చెత్త కుప్పల మయంగా దర్గా కాలనీ
- మిషన్ భగీరద నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రమైన పెద్దవూర గ్రామ పంచాయతీ అభివృద్ధికి నోచుకోకుండా పోతోంది. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సంగారం, పెద్దవూర, ఈదులగూడెం కలిపి పెద్దవూర పంచాయతీగా ఏర్పడింది. మొత్తం జనాభా 3,859 మంది ఉండగా 2,435 ఓటర్లు 12 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లోని ఓపెన్ డ్రెయినేజీలు 15 ఏండ్ల క్రితం తీసినవి కావడంతో మొత్తం పూడిపోయి చెత్తాచెదారం పేరుకుపోయి, దుర్గంధం వెదజల్లుతుంది. గుంటూరు, హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న పెద్దవూర గ్రామ పరిస్థితులు, సమస్యలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..

పేరుకే పెద్దవూర మండల కేంద్రంలో ఐదు సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా, మినీ గురుకుల, రెసిడెన్సియల్ పాఠశాల, అన్నిరకాల కార్యాలయాలు, హాస్పిటల్, వ్యాపార కేంద్రంగా విరాజిళ్ళుతుంది. కానీ మండలకేంద్రంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందలా వున్నాయి. మండలకేంద్రంలో ఏ వార్డులో చూసిన సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇక్కడ పాత ఎస్సీ కాలనీ ఇండ్లు ముందు చెత్త మురుగు కుప్పలు చేరి దుర్వాసనతో అల్లాడి పోతున్నారు. దర్గా కాలనీ మొదటి వార్డు ఇండ్ల ముందే చెత్త కుప్పలు, మురికి నీరుతో ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరు, ఆ మురికి డ్రెయినేజీ నీరు జనావాసాల్లోకి ప్రవేశించింది. దీంతో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్త ఎస్సీ కాలానిలో మురుగు కాలువల్లో మట్టితీయక నీళ్లతో నిండి పోయింది. పెద్దవూర పంచాయతీ పరిధిలోని సంగారం గ్రామం 9, 11, 12, వార్డులు ఉన్నాయి. ఇక్కడ కూడా 15 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం హయంలో ఉన్న మురుగు కాలువలు పూడిపోయి వీధుల్లో చేరీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామంలో ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు తొలగించకుండా కాలయాపన చేయడంతో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగుతున్నాయి. ఒక్క విధంగా చెప్పాలంటే సమస్యలకు, దోమలకు కేరాఫ్ అడ్రస్‌గా పెద్దవూర గ్రామ పంచాయతీ ఉందని చే

మిషన్ భగీరద నీళ్లు రావడం లేదు



బొడ్డుపల్ళి అలివేలు పెద్దవూర

4వ వార్డు మాది. వార్డుకు మిషన్ భగీరద నీళ్లు రావడం లేదు. గతంలో వేసిన పైపు లైన్లు మురుగు కాలువల నుంచి పైపు ద్వారా వస్తున్నాయి. ఒక్కొక్క సారి పగిలి మురుగు నీళ్ల వస్తున్నాయి. మురుగు కాలువలు లేక ఇండ్ల ముందే మురుగు నీళ్ల చేరి దుర్వాస వస్తుంది. వర్షకాలం ఇబ్బంది పడుతున్నాము.

ఇండ్ల ముందే వ్యర్దాలు పోస్తున్నారు



మట్టపల్లి లక్ష్మమ్మ (మొదటి వార్డు,పెద్దవూర)

గత అరేండ్లుగా ఇంటిముందే మట్టికుప్పలు, చెత్త కుప్పలు, చెట్ల ఆకులు రెమ్మలు, కోళ్ల, చేపల, చిన్నపిల్లల వ్యర్దాలు అన్నీ ఇంటి పక్కనే వేస్తున్నారు. కంపు వాసన వస్తుంది. కొద్దీ సేపు ఇంటి బయట కూర్చుందామన్నా భరించలేనీ వాసనతో అల్లాడి పోతున్నాము. ఇంట్లో ఉండి కిటికీలు తీస్తే వచ్చే వాసనను భరించలేక పోతున్నాము.

ప్పుకునే ప
రిస్థితి మండలంలో



నెలకొంది.

అద్వాన్నాంగా డ్రైయినేజీ

గ్రామ పంచాయతీలో ఉన్న అన్నీ వార్డుల్లో ఎక్కడ మురికి నీరు పారేందుకు డ్రెయినేజీ వ్యవస్థ లేదు. అక్కడక్కడ మురికి నీటి కాలువలు ఉన్నా అవి చెత్తతో నిండడంతో రోడ్లపై మురికి నీరు పారుతోంది. మురికి నీటి కాలువలు నిర్మించక పోవడంతో ఆ మురికి నీరంతా రోడ్లపై పారుతూ కంపు కొడుతోంది. పారిశుధ్యం అస్తవ్యస్తం కావడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగాయి. ఏండ్లు గడుస్తున్నా కాలువల నిర్మాణం జరగడం లేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్య సమస్యతోపాటు వ్యాధులు ప్రబలే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రాని మిషన్ భగీరద నీళ్లు

మండలంలోని అన్ని గ్రామాలాలో మిషన్ భగీరద నీళ్ల వస్తున్నా మండల కేంద్రంలో మాత్రం చుక్కనీళ్ల రావడం లేదు. 60 లక్షలు కేటాయించినా ఇంత వరకు పనులే ప్రారంబించలేదు. గత ప్రభుత్వం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యర్డులో పెద్దవూర గ్రామానికి తాగునీళ్లు అందిస్తున్నారు. ఇప్పుడు అవే నీటిని వాడుకుంటున్నారు. మురుగు కాలువాల్లో నుంచి పైపులైన్ వేశారు. ఆ నీళ్లనే తాగుతున్నారు పెద్దవూర గ్రామ ప్రజలు. గత తోమిదేండ్లుగా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, మిషన్ భగీరద తాగునీటికోసం ఎలాంటి పనులు జరుగ లేదని, ఇప్పుడు ఉన్నది కనిపించేది అంత గత ప్రభుత్వ హయాంలో జరిగినవేనని గ్రామస్తులు చెపుతున్నారు.



ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల చేయాలి

- నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం 21న కలెక్టరేట్ ముట్టడి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతోపాటు, నియోజకవర్గంలోని గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నట్టు వెంటనే శాసనసభలో తీర్మానం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో ఆ పార్టీ చేపట్టిన రెండు రోజుల దీక్ష సోమవారం రెండో రోజు కొనసాగింది. ఈ దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు.గంధమల్ల రిజర్వాయర్ సాధన కోసం, ఆలేరు ప్రభుత్వాస్పత్రిని 100 పడకలుగా మార్చాలని ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సునీత ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి నుండి సందేశం అందిందని రహదారి బంగ్లా వద్ద విలేకర్ల సమావేశంలో తెలిపారని గుర్తు చేశారు. మళ్లీ రెండోసారి ఆలేరు రెవిన్యూ డివిజన్ కోరుతూ శాసనసభలో వినతి పత్రం ఇవ్వడంతో పాటు, జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలన అధికారులకు తెలియజేశారన్నారు. శాసనసభ రద్దులోపు ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల 30పడకల నుండి 100 వంద పడకలను ఏర్పాటు చేయాలని , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియాస్పత్రిగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేయాలనికోరారు. మండలం లోని వివిధ గ్రామాలకు పోయే దారులలో ఉన్న లో లెవెల్ కాజ్ వే లను హై లెవెల్ బ్రిడ్జి లు గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఎ. ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్య రాజయ్య, పాల్, తులసయ్య, సిఐటి పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, పిక్క గణేష్, సంగీ రాజు, దాసి శంకర్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, బండ శ్రీను, మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి, మధ్యబోయిన ఉప్పలయ్య, కూరాకుల మల్లికార్జున్, పారుపల్లి సత్తయ్య, వాలి, మహేందర్, సుధాకర్, వెంకటేష్ చెక్క పరుశు రాములు, కారే రాజు,నర్సయ్యపాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఎస్పీకి వినతి

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అపూర్వరావుకు జిల్లా కేంద్రంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు వరుణ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితో మండల జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు బాగు చేస్తుండగా వారిపై రాళ్లతో దాడి చేయడం సరైనది కాదన్నారు. విలేకరులను కులం పేరుతో దూషించి దుర్భాషలాడరన్నారు. వారిని వెంబడించి దాడి చేయడం అమానుషమన్నారు. జర్నలిస్టులకు భద్రత లేదని వెంటనే దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంప్రసాద్, వేములపల్లి మండల విలేకరులు డీ.వెంకటేశ్వర్లు, వీరయ్య, జానయ్య, నాగయ్య, ఆంజనేయులు, నాగరాజు, నాగేష్, ప్రసాద్, సైదులు, రమేష్, హరి, భరత్, ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన మోడీ క్రూరత్వానికి నిదర్శనం

- దురాగాతాలకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులు కదిలిరావాలి
- అరుణోదయ విమలక్క



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దేశంలో భాగమైన మణిపూర్‌ను అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత లౌకిక ప్రజాస్వామిక శక్తులందరిపై ఉందని ఉభయ తెలుగు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క అన్నారు. సోమవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు, అమానవీయ క్రూర దాష్టీకాలకు వ్యతిరేకంగా మణిపూర్ ఆకృత్యాల వ్యతిరేక పోరాట కమిటీ అధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణోదయ విమలక్క మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా తయారు చేయడానికి, బీజేపీ ఒక వైపు బేటి పడావో, బేటి బచావో నినాదాలు ఇస్తూ మరో వైపు మణిపూర్‌లో కుకీల తెగలను, మహిళలను కుక్కిచంపుతున్నారని ఆరోపించారు. పోలీసులే కుకీ మహిళలను మైథీ తెగలకు అప్పగిస్తున్నారన్నారని, ఇది చట్టం చేయాల్సిన పనేనా అని ప్రశ్నించారు. మణిపూర్ ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మనువాద బలోపేతం కోసం మానవత్వాన్ని బీజేపీ చంపుతుందన్నారు. ఇంత అమానవీయ ఘటనలు జరుగుతుంటే పార్లమెంట్‌లో మణిపూర్ విషయాన్ని చర్చకు రానివ్వకపోవడం మోడీ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలిపారు. దేశంలో జఠిలమైన సమస్యలను పక్కకు పెట్టి బీజేపీ పసలేని అంశాలపై చర్చ చేస్తుందన్నారు.

మణిపూర్ బాధితులకు బాసటగా నిలబడదాం గోసుల మోహన్

మణిపూర్‌లో జరుగుతున్నది మతాల మధ్యనో, కులాల మధ్యనో జరుగుతున్న ఘర్షణ కాదని, బాధితులకు బాసటగా నిలబడద్దామని మానవ హక్కుల వేదిక బాధ్యులు గోసుల మోహన్ అన్నారు. మో(గో)డీ స్వార్థం కోసమే అత్యాచారాలకు, ఆకృత్యాలకు తెర లేపిందనారు. కుకీ తెగలకు ఉన్న స్వయం ప్రతిపత్తిని రూపుమాపడానికే బీజేపీ హింసకు తెరలేపిందన్నారు. బీజేపీ అలసత్వం వలనే వేలాదిమంది నిరాశ్రయుతులు అవుతున్నారని వారికి బాసటగా ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు,పౌర సమాజం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీ మతోన్మాదాని నిలువరించాలి

దేశంలో బీజేపీ మతోన్మాదం రోజు రోజుకి పెట్రేగి పోతుందని ప్రముఖ కవి స్కైబాబ మండిపడ్డారు. మైనారిటీల టార్గెట్‌గా ముంధుకు పోతుందన్నారు. వీటిని నిలువరించాలంటే ఈ సమయంలో అన్ని కులాలు, మతస్థుల వారితో అలయ్ బలై కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. అప్రమత్తం కాకపోతే, పాలకులను నిలదీయకపోతే మనదాకా వచ్చే ప్రమాదం లేకపోలేదు అన్నారు. పలస యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, హైకోర్టు అడ్వకేట్ కట్టా భగవంతరెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మకంటి కొమురయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లేబోయిన జానీ, రాష్ట్ర నాయకులు, బెల్లి నాగరాజు, బాబురావు, పీఓడబ్ల్యూ మంగ, మానవ హక్కుల వేదిక నాయ చింతమల్ల గురూజీ, క్రిస్టపర్, ప్రభు చరణ్, పీ.జేమ్స్, బీ.ప్రదీప్ సామ్యూల్, లక్ష్మయ్య నవనీత్ శ్యాంసుందర్, ఆశీర్వాదాం, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-సూర్యాపేట

పాలు ,పాల ఉత్పత్తులు కల్తీ చేయడం నేరమని, ఎవరైనా కల్తీకి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత ప్రత్యేక తనిఖీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు.సోమవారం పట్టణంలోని పలు పాల కేంద్రాలను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమంగా పాలు తయారు చేస్తున్నట్లు లేదా పాల కల్తీ గురించి ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే 9885407703 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని , వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. వినియోగ దారులకు నాణ్యమైన పాలు ,పాల ఉత్పత్తులు అందించాలని ఆహార విక్రయదారుల కు సూచించారు. పాల నమూనాలు సేకరించి ప్రత్యేక పరీక్షల కోసం హైదరాబాదు పంపించారు. ఫలితాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తి , లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే తెరపైకి బీసీ బంధు

- టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తమ వైపల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీ బంధు పథకాన్ని తెరపైకి తీసుకొచ్చిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు .సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు మాటలు చెప్పి రెండవసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డుల జారి ప్రక్రియను పూర్తిగా నిలిపి వేసిందన్నారు . .దళితులకు ఒక్కొక్క నియోజకవర్గానికి 1500 మంది చొప్పున 17700 కోట్లు కేటాయించి ఒక్కరికి కూడా దళిత బంధు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ పాల సెంటర్ చైర్మెన్ గాజుల దశరథ, డైరెక్టర్ అచ్చిని బిక్షపతి, మహిళా అధ్యక్షురాలు దీప ,నాయకులు రంగయ్య పాల్గొన్నారు.

BEFORE THE CHAIRMAN: MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE III ADDIL., DISTRICT JUDGE CUM FAMILY JUDGE) AT NALGONDA
O.P. No. 347 OF 2021

Between:
Kampati Ramulu ......Claimant
AND
Sri. Dharmapuri Chanti and others .... Respondents

NOTICE

To
Sri. Tejavath Vinodu @ Vinoda S/o Rajanna. R/o Kothagudem Bazar of Suryapet town, Mandal and District. Telangana State- India.
(Registered Owner of the Auto bearing No. T.S-05-UA-6455)

Please take notice that the above named Claimant have filed a above claim petition for grant of compensation against you and Insurance Company. The above Claim petition is posted on 11-09-2023 for your appearance. So you may appear in Person or through your Advocate on 11-09-2023 at 10-30 A.M., before this Hon'ble Court. In case of your absence the matter will be decided exparte.

(PUBLISHED AS PER THE ORDERS OF THE HONBLE COURT)
THUMMALA VENKAT REDDY
ADVOCATE:NALGONDA.
Cell No. 94401 17194
Nalgonda.
Dt :11-08-2023

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHONGIR
O.S.No: 172 of 2023

Between:-
Mr.Vadicherla Srinivas & Others .....*Plaintiffs*
AND
The Tahsildar, Bhongir Mandal. Yadadri Bhongir District & another ....*Defendants*

NOTICE

To,
1.The Tahsildar, Bhongir Mandal,
2.To Whom so ever it may concern .....*Defendants*

Please take notice that the above named plaintiffs are filed the above Suit for declaring them as Legal heirs and Successors of deceased late Smt. Vadicherla Geetha against the defendants and the said case is posted on 31-08-2023 for appearance of defendants. In spite of this notice if you the above named defendants, fails to appear before this Hon'ble Court in the above mentioned date on 31-08-2023 at 10.30 AM either in person or through an Advocate, otherwise you will be set ex party and The Hon'ble Court will be passed appropriate Orders in favour of plaintiffs

//BY ORDER OF THE HON'BLE COURT//
SRI.G.LINGAIAH, B.Com, LL.M,
SRI.P.NARAHARI,
SRI.N.RAJASHEKAR,
ADVOCATES, BHONGIR,
Cell.No. 9848442258

గృహలక్ష్మి గడువును పొడిగించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత 10వ తేదీలోపు గృహలక్ష్మికి దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పిన ప్రభుత్వం కుల, ఆదాయ, సదరం సర్టిఫికెట్లను విధిగా జత చేయాలని పెట్టిన నిబంధన లబ్ధిదారులను కుదించే చర్య అని తక్షణం నిబంధనను ఎత్తివేసి గడువును పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల ఆఫీస్‌లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కొత్తగా పొందాలంటే కనీసం వారం టైం పడుతుందన్న విషయం ప్రభుత్వానికి తెలిసినా కూడా గడువు సమయాన్ని కొద్దిగా ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆదాయ, కుల ధ్రువపత్రాలను జత చేయాలని చెప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి గెలిచి అధికారంలోకి వచ్చాక మూడు లక్షలు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అవుతుందని తెలిపారు. మూడు లక్షలతో ఎలా కడతారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఐదు లక్షల రూపాయలకు పెంచాలని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలను గుర్తించి నివాస పట్టా ఇవ్వడంతోపాటు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికను గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఎంపిక చేయాలని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అందులో భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలని తెలిపారు.

IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHONGIR
O.S.No: 173 of 2023

Between:-
Smt. Boodida Jayamma & Others .....*Plaintiffs*
AND
The Tahsildar, Bommalaramaram Mandal, Yadadri Bhongir District & another .....*Defendants*

NOTICE

To,
1.The Tahsildar, Bommalaramaram Mandal,
2. All concerned. .....*Defendants*

Please take notice that the above named plaintiffs are filed the above Suit for declaring them as Legal heirs, and Successors of deceased late Sri.Boodida Janardhan against the defendants and the said case is posted on 31-08-2023 for appearance of defendants. In spite of this notice if you the above named defendants, fails to appear before this Hon'ble Court in the above mentioned date on 31-08-2023 at 10.30 AM either in person or through an Advocate, otherwise you will be set ex party and The Hon'ble Court will be passed appropriate Orders in favour of plaintiffs

//BY ORDER OF THE HON'BLE COURT)//
SRI.G.LINGAIAH, B.Com,LL.M,
SRI.P.NARAHARI,
SRI.N.RAJASHEKAR,
ADVOCATES/BHONGIR,
Cell.No. 9848442258

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.No.160 OF 2015

Between:-
Tuniki Ramulamma .....*Plaintiff*
AND
Nampally Gopal Reddy .....*Defendants*
To
D.No.11 Nampally Venkat Reddy S/o: Janardhan Reddy, Occu: Agriculture
D.No.14 Ramavath Dharma S/o: Paditha, Aged: about 60 years,
D.No.15 Kandukuri Mallesham S/o: Pedda Chandraiah, Aged: about 43 years
All are R/o: Ghousekonda Village, Pochampally Mandal, Dist. Yadadri-Bhongir.

*****

Take notice that the above named plaintiff field the above said suit for partition and separate possession and the above said suit is posted on 29-08-2023 for your appearance. As such you the above named persons shall appear before the said court on the above said date at 10.30 A.M in person or through your pleader, otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JUKANTI RAVINDAR
CH.AILAIAH & K.PRAMOD KUMAR
ADVOCATES:BHONGIR.
Cell: 9848511755
Counsel for the Plaintiff

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు: యాదాద్రి భువనగిరి
G.W.O.P No: 07 OF 2023

మధ్యన:
గులము బాలయ్య .....వాది
మరియు
టు హూం సో ఎవర్ ఇట్ మె కన్‌సర్ .....ప్రతివాది

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు గులము బాలయ్య, తండ్రి: బాలయ్య, వయస్సు: 71 సం॥లు, వృత్తి: వ్యవసాయము, నివాసం: ఇంటి నెం. 1-41, పెద్దరావులపల్లి గ్రా॥, మం॥ పోచంపల్లి, జిల్లా॥ యాదాద్రి భువనగిరి గారు తన మనమరాలు అయిన కుమారీ గులము బావన వయస్సు: 12 సం॥లు తన పేరుమీద వ్యవసాయ భూమి సర్వే నెం. 270/E/1, ఎకరము 0.10 గుంటలు, సర్వే నెం. 270/EE/1 ఎకరము 0.20 గుంటలు మరియు సర్వే నెం. 270/వూ/2 ఎకరము 3-00 గుంటలు మొత్తం విస్తీర్ణము 3-30 గుంటలు గ్రా॥ పెద్దరావులపల్లి, మం॥ పోచంపల్లి జిల్లా॥ యాదాద్రి భువనగిరి లో కలదు. ఇట్టి భూమి కి సంబంధించి నేను గులము బావన కు, మరియు పై ఆస్తికి పూర్తి సంరక్షకుడిగా ఉంటానని శ్రీ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో దావా వేయడం జరిగినది. పై దావా పట్ల ఎవరికైన ఆక్షేపణలు ఉన్నట్లయితే వారు తేది: 18-08-2023 ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు కు స్వయంగా గాను, తమ న్యాయవాది ద్వారా తగిన అదారాలతో రాగలరు. లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు లేవని కోర్టు గ్రహించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరు.

(మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు అనుమతితో)

శ్రీ సురకంటి జంగారెడ్డి,
న్యాయవాది.
సెల్: 9030697181

గంగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-డిండి

డిండి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల కార్యదర్శి బొడ్డుపల్లి జయంత్ తండ్రి బొడ్డుపల్లి గంగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు క్రింద పడి హైదరాబాద్‌లోని మ్యాక్స్ క్యూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గంగయ్యని సోమవారం దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వర్‌రావు, పేర్వాల జంగారెడ్డి, కృష్ణారెడ్డి, ఉప్పుగంటి ప్రశాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాటల పోటీలు



నవతెలంగాణ-నాంపల్లి

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కే.సంజీవరావు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, స్రవంతి, ప్రజానాట్య మండలి మండలం నాయకులు కసిపాక లింగస్వామి, విద్యార్థులు శేఖర్, శైలు, వేదతి, పావని తదితరులు పాల్గొన్నారు.

19న ఓటు హక్కుపై 5 కే రన్

●జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి ఈ నెల 19 వ తేదీన అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అన్న అంశంపై అవగాహన కలిగించేందుకు ఉదయం 6 గంటలకు 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో ఓటర్ నమోదు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌ఓలు, ఈఆర్‌ఓలు 5 కే రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓలు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. రెండవ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2023 కార్యక్రమంలో భాగంగా 2023 అక్టోబర్ ఒకటవ తేదీ అర్హత తేదీగా ఈ నెల 21 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 19 వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి, 2023 సెప్టెంబర్ 28 వ తేదీలోగా విచారణ చేసి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 4 న తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1,747 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని, కొత్తగా 19 పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ప్రతిపాదనలు పంపించగా భారత ఎన్నికల సంఘం ఆమోదంకు పంపినట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.



పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపెయిన్

పోలింగ్ కేంద్రాలలో ఆగస్ట్ 26, 27 సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ క్యాంపైన్ నిర్వహిస్తామని, ఆయా తేదీలలో బీఎల్‌ఓలు పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉండాలని, ఓటర్ జాబితాలో నమోదు కాని అర్హులైన ఓటర్లను నమోదు చేయాలని, స్పెషల్ క్యాంపైన్ గురించి విస్తృత ప్రచారం గావించాలని తెలిపారు. బీఎల్‌ఓలు, బూత్ లెవల్ ఏజెంట్‌లు పాల్గొనాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయా కేంద్రాలలో బీఎల్‌ఓలకు సహకరించాలని కోరారు. ప్రతి నియోజక వర్గం లో ఆర్‌ఓ కార్యాలయం వద్ద ఈవియం ప్రదర్శన కేంద్రం ఏర్పాటు చేసినట్లు, ప్రతీ నియోజకర్గస్థాయిలో ఒక మొబైల్ వాహనం ద్వారా ఈవీయం, వీవీ ప్యాట్ యంత్రంల ద్వారా ఓటు వేయడంపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పీ.నర్సిరెడ్డి సీపీఐ(ఎం), బక్క పిచ్చయ్య (బీఆర్ఎస్), పోతేపాక లింగస్వామి (బీజేపీ), శంకర్ నాయక్, (కాంగ్రెస్) వంటేపాక యాదగిరి (బీఎస్పీ), షేక్ మోయిన్ (ఏఐఎంఐఎం), మల్లికార్జున్ (టీడీపీ), రిటైడ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, ఎన్నికల డీటీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గుర్తింపుకు ఇంటింటి సర్వే

ఈ నెల 16 నుండి 31 వరకు కుష్టు వ్యాధి గుర్తింపుకు ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందరు అధికారులు అవగాహన కల్పించి ఆశా కార్యకర్తలు, వాలంటీర్ టీమ్‌లు ఏర్పాటు చేసి కుష్టు వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి చికిత్స అందించుటకు ఇంటింటి సర్వే నిర్వహించి ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.కొండల్‌రావు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని మొదటి దశలో గుర్తించి బహుళ ఔషధ చికిత్స విధానం ద్వారా నయం చేయవచ్చు అని వివరించారు. జిల్లాలో 133 కేసులు ఉన్నట్లు వారికి చికిత్స అందిస్తునట్లు, ఇంకా వ్యాధి గ్రస్తులు ఉంటే గుర్తించుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కుష్టు నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ.హరిక్రిష్ణ, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీపీఓ విష్ణు వర్ధన్, డీపీఆర్ఓ శ్రీనివాస్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణ వేణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ శ్రీనివాస్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరో రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలి

●రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

బీజేపీ నాయకత్వంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై మరో రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత రైతు సంఘాల, దేశవ్యాప్త పిలుపుమేరకు నైట్ విజిల్ జన జాగరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా చర్చ లేకుండా, ప్రతిపక్షాలు పార్లమెంటు ఆవరణలో లేకుండా చూసి బిల్లును ఆమోదించుకోవడం సిగ్గుచేటన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకురైలు మార్గాలను, విమాన మార్గాలను, ఎల్ఐసీని వీటితోపాటు మరికొన్ని ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా దారా దత్తం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి తెచ్చిన నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీముల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు



ఇవ్వాలని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తానన్నచెప్పి, రాతపూర్వకంగా రాసి ఇచ్చిన ప్రభుత్వం సంవత్సరన్నర గడిచిన నేటికీ అమలు చేయలేదని అన్నారు. కనీస మద్దతు ధరల చట్టం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, స్థానిక సర్పంచి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మిర్యాల వెంకన్న, రైతు సంఘం జిల్లా నాయకులుసాగర్ల మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిర్యాల భరత్, సీఐటీయూ జిల్లా నాయకులు, వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు వేముల లింగస్వామి, కసి పాక లింగస్వామి, సిద్ధిక్, వంశీ, రాజు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లోచేనేత కార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభలు

●రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4, 5 తేదీలలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్ తెలిపారు. సోమవారం ఎస్బీటీ మార్కెట్ ట్రస్ట్ భవన్‌లో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత మగ్గాలకు జియో టాక్ వేయకపోవడం వలన చేనేత సంఘాలు, ఉత్పత్తి చేసిన చేనేత వస్త్రాలను టెస్కో కొనుగోలు చేసి డబ్బులు చెల్లించక, సంఘాలలో ఉన్న వస్త్రాలను ఖరీదు చేయకపోవడం వలన వస్త్ర నిలువలు పేరుకుపోయాయని, టెస్కో చేనేత సహకార సంఘాలకు బకాయిలు చెల్లించకపోవడం వలన సంఘాలు అప్పుల కూరుక పోయాయని, ఇటువంటి పరిస్థితుల్లో చేనేత సహకార



సంఘాలు, సహకారేతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, చేనేత వస్త్ర పరిశ్రమ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నలగొండ పట్టణంలో సెప్టెంబర్ 4, 5 తేదీలలో నిర్వహిస్తున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగంలో ప్రముఖ నాయకులు మిరియాల సోమయ్య, రాపోలు దత్త గణేష్, జిల్లా బిక్షం ,మిర్యాల యాదగిరి, కర్నాటి యాదగిరి, జిల్లా గణేష్, దుడుగు లక్ష్మీనారాయణ, చిలుకూరు లక్ష్మీనర్సు, మిరియాల రంగయ్య, తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, నామిని ప్రభాకర్, రాపోలు వెంకన్న, ఏలే శ్రీనివాస్, బొల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

●సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 52వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా భిక్షాటన చేస్తూ ప్రభుత్వం మా వేతనాలు పెంచకుండా మమ్ములను బిక్షగాలుగా మార్చిందని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తక్షణమే స్కూల్ స్వీపర్లు అందరినీ రెగ్యులర్ చేయాలని రిటైర్డ్ అయిన వారికి 15 లక్షల రూపాయల బెనిఫిట్ నెలకు రూ. 10,500 పెన్షన్ ఇవ్వాలని, మరణించిన వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సమ్మెకు టీఎస్ యూటీఫ్ మద్దతు : ఎడ్ల సైదులు

గత 52 రోజులుగా స్కూల్ స్వీపర్లు సమ్మె చేస్తుంటే



ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం ముందు 52వ రోజు జరుగుతున్న స్కూల్ స్వీపర్ల సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడారు. వెంటనే స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లు చేసే పోరాటానికి ఉపాధ్యాయ వర్గం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.హనీఫ్, మహిళా అధ్యక్షురాలు ఈ.పూలమ్మ, మేడిగా నాగయ్య, కృష్ణవేణి, కే.వెంకట్ నారాయణ, అండాలు, డీ.మల్లయ్య, సిహెచ్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామాలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నడిగూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతూనే రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో అండాలు, ఎంపీఓ నాగలక్ష్మి, స్థానిక సర్పంచ్ మాదా నాగరాజు, మంగళపల్లి సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు, నాయకులు లోడే రమేష్, అబ్బగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పెండింగ్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాల పెండింగ్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 4 ఏఎల్ఓ పరిధిలో వేలాది మంది నిర్మాణరంగ కార్మికులు ప్రమాద మరణం, సహజ మరణం, పెళ్లి కానుక, ప్రసూతి కానుక తదితర పథకాల కోసం లేబర్ ఆఫీసులో అప్లై చేసుకొని సంవత్సరాల తరబడి చెప్పులు అరిగేలాగా తిరుగుతున్న ఈ క్లైమ్‌లను పరిష్కరించడంలో లేబర్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ క్లైమ్లను వెంటనే



పరిష్కరించకపోతే లేబర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ క్లైములు ఎందుకు ఉన్నాయని లేబర్ అధికారులను ప్రశ్నిస్తే లేబర్ అధికారులకు పని ఒత్తిడి ఉందని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న పెండింగ్ క్లైమ్లను 15 రోజుల్లో క్లియర్ చేయకపోతే లేబర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు బైరం దయానంద్, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, బీఎం.నాయుడు, బొల్లెద్దు సైదులు, వీ.శంకర్, వరికుప్పల ముత్యాలు, ఏర్పుల జ్యోతి, మొగుదాల వెంకటేశం, కే. పరశు రాములు, బిక్షం, ఇన్నయ్య కత్తుల జగన్, మల్లయ్య, సుదర్శన్, బాబా, యాసరాని వీరయ్య, సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎవరు?

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో రాజకీయంగా ప్రత్యేకత సంచరించుకున్న నార్కట్‌పల్లి మండలానికి తహసీల్దార్ ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇటీవల కాలంలో బదిలీపై వచ్చిన కార్తీక్ తహసీల్దార్ పదోన్నతిపై భద్రాచలంకు వెళ్లారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహసీల్దార్ మురళీమోహన్ తహసీల్దార్‌గా పదోన్నతిపై సూర్యాపేట జిల్లాకు వెళ్లారు. దీంతో నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్ పోస్టులు ఖాళీ అయ్యాయి. గత మూడు రోజులుగా ఆదాయ, కుల ధ్రువీకరణాలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా భూముల రిజిస్ట్రేషన్ నిమిత్తం సోమవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్ విధులు నిర్వహించారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఉన్న నార్కట్‌పల్లి మండలానికి పూర్తిస్థాయిలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ లేకుండా ఉండడం చర్చనీయాంశంగా మారింది. డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్‌లను నూతన నియామకం చేపడతారా? చిట్యాల డిప్యూటీ తహసీల్దారును కొనసాగిస్తారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఏది ఏమైనప్పటికీ భౌగోళికంగా విస్తీర్ణంలో ఎక్కువగా ఉన్న నార్కట్‌పల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు కొనసాగుతున్నాయి. మండలంలో ప్రధానంగా రాజకీయంగా ప్రత్యేకంగా సంతరిచుకున్న మండలంలో ఎవరు లేకపోవడం చర్చాంశనియంగా మారింది.




టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా శ్రీకాంత్, పాషా

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్ మండల టీడీపీ అధ్యక్షులుగా వెల్మకన్నే గ్రామానికి చెందన నెట్టు శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శిగా గట్టుప్పల చెందిన ఎండీ.పాషాను ఎంపిక చేసినట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా సూరేపల్లి నరసింహ (గట్టుప్పాల), అధికార ప్రతినిధిగా గుర్రం కొండయ్య (తెరేటిపల్లి), కోశాధికారులుగా బద్దుల వెంకటేష్ (వెల్మకన్నె), రావుల చిన్న మారయ్య (నామపురం), కార్యనిర్వాహక కార్యదర్శిగా పంకర్ల సుధాకర్ (శేరిగుడెం), కార్యదర్శిగా దుబ్బాక జంగయ్య (గట్టుప్పల్) లను ఎంపిక చేసినట్టు ఐలయ్య యాదవ్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

●గ్రీవెన్స్‌డేలో ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్


ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో



ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదుల్లో భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల ఉన్నాయని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం గుండ్రాంపల్లి నుండి ఏపూరు, పెరేపల్లి వరకు మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతులకు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. డీఈసీ కంపెనీ వారి సహకారంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం పదిహేను లక్షలతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు, ఐదు లక్షలతో నిర్మించనున్న డ్రైవర్స్ అసోసియేషన్ భవన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, గ్రామ సర్పంచ్ పాలెం మాదవి మల్లెష్, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులకే సంక్షేమ పథకాలను అందివ్వాలి

●కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి పథకాలను అర్హులకి అందివ్వాలని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కే.శంకర్‌నాయక్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కేవలం అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వారి అనుచరులు, కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక అధికార యంత్రాంగం ద్వారా లేదా డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ నాయకులు పెరిక వెంకటేశ్వర్లు, తిప్పర్తి, కనగల్ మండల అధ్యక్షులు జూకూరి రమేష్, గడ్డం అనూప్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి

●సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అమరవీరుడు, మిర్యాలగూడ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణ కర్త, రాగిరెడ్డి వీరారెడ్డి 42 వర్ధంతి సభ నేడు మండలంలోని రాయిని పాలెంలో నిర్వహిస్తున్నట్లు, ఈ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్టీ కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ బయలుదేరి రాయిని పాలెం వీరారెడ్డి స్థూపం వద్ద



సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభకు పార్టీ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వీరారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పతని శ్రీను, సైదనాయక్, వెంకటరెడ్డి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు దక్కాల్సిన వాటా అందించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ గురుకులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ప్రకారం దక్కాల్సిన వాటా బీసీలకు దక్కడం లేదని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ల విషయంలో, ఉద్యోగాల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైతే రిజర్వేషన్ ఉన్నదో రిజర్వేషన్ అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. గురుకుల అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. బీసీ గురుకులాల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతనే ఇతర కులాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ గురుకుల సెక్రటరీ పోస్టుకు బీసీ ఐఏఎస్ అధికారిని నియమించాలని కోరారు. బీసీ గురుకులంలో బీసీ విద్యార్థులకు బీసీ ఉద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమిస్తామని చెప్పారు.

ఇండియన్ పోలీస్ మెడల్‌కి ఎంపికైన అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆర్ఎస్ఐగా 1991 సంవత్సరంలో ఎంపికై 1992 నుండి 5 సంవత్సరాల కాలం పాటు గ్రే హౌండ్స్‌లో విధులు నిర్వర్తించిన నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు ఇండియన్ పోలీస్ మెడల్‌కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ 1993 లో గ్రే హౌండ్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ఉత్తమ సేవ పతకం, 2009 వ సంవత్సరంలో కఠిన సేవ పతకం లభించిందని తెలిపారు. ఆర్ఎస్ఐ నుండి సివిల్ ఎస్ఐగా కన్వర్షన్ అయ్యి వివిధ హెూదాలో కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, ఖమ్మం జిల్లాలలో విధులు నిర్వర్తించనని, ఐపీఎమ్ మెడల్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.



గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన ప్రారంభం

●తిలకించిన అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గాంధీ ఉచిత సినిమా ప్రదర్శన సోమవారం ప్రారంభమైంది. గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు, తల్లి దండ్రులు, ప్రజలు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశామని, ఈ నెల 24 వరకు థియేటర్‌లలో ఉచిత ప్రదర్శన ఉంటుందని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని వెంకటేశ్వర సినిమా టాకీసులో విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను ఆయన ఆర్డీఓ రవి, డీపీఆర్ఓ శ్రీనివాస్, ఎంఈఓలు నర్సింహ, అరుంధతిలతో కలిసి కొద్దిసేపు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



చండూర్, చిట్యాల, దేవరకొండ, మాల్, మిర్యాలగూడ, నల్గొండ, నాంపల్లి థియేటర్లలో 6,255 మంది విద్యార్థులు వీక్షించినట్టు తెలిపారు. ఈనెల 15, 20 తేదీలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈనెల 24 వ తేదీ వరకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు తమ విద్యార్థులందరూ చిత్రాన్ని వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మూసి రోడ్డు రెండో వార్డులో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటేపాక సతీష్, చనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, దైద సురేష్, వంటెపాక నక్షత్, పట్టేటి వెంకటేష్, స్థానికులు పాల్గొన్నారు.

బొజ్జనాయక్ మృతిపట్లసంతాపం

నవతెలంగాణ- చివ్వేంల

మండలంలోని సూర్య తండ గ్రామ బీజేపీ నాయకులు ధరావత్ జాను నాయక్ తండ్రి ధరావత్ బొజ్జ నాయక్ అనారోగ్యం కారణంగా చనిపోవడంతో వారి మృతదేహానికి సంకినేని అరుణ్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మండల పార్టీ అధ్యక్షులు పేర్యాల లక్ష్మణరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మధ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, జిల్లా నాయకులు కొణతం అప్పిరెడ్డి, పఠాన్ పాషా, కొప్పుల క్రాంతి రెడ్డి, బానోత్ శ్రీకాంత్, జోగం సాయి, హరికృష్ణ ఉన్నారు.



నవతెలంగాణ
నిజాన్ని తెలుగు జాతికిస్తుంది
సూర్యాపేట
11
మంగళవారం 15 ఆగస్టు 2023

గరిడేపల్లి తహసీల్దారుగా బండ కవిత

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల తహసీల్దారుగా బండ కవిత సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె కేతేపల్లి, నల్లగొండ మండలాలలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేశారు. ఆమె ప్రమోషన్‌పై గరిడేపల్లి తహసీల్దార్‌గా వచ్చి భద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ కార్తికేయ ఎన్నికల నేపథ్యంలో సొంత జిల్లా కావడం అలాగే డిప్యూటీ కలెక్టర్ ప్రమోషన్ రావడంతో భద్రాది కొత్తగూడెం శ్రీ సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ స్పెషల్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు.



ఎమ్మెల్యే సైదిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని గరిడేపల్లి మండలం మండలంలో కొండాయగూడెం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినందుకు ఆ గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానం చేశారు. గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ వారి ఆధ్వర్యంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హన్మకొండ వారిచే నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్ శాఖ వారికి, జర్నలిస్టులకు,హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నవారికి వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత ఆపరేషన్లు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ, ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా చెకప్‌లు చేసి అవసరమైన ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలలో మొదటి మంగళవారంతో పాటు మూడవ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సైదులుకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశగాని సైదులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. సోమవారం ఆయన మృతదేహానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ తూముల భుజంగరావు పూలమాల వేసి, పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం తహసీల్దార్‌గా సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

నూతన తహసీల్దార్‌గా తుమ్మల సురేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నాంపల్లి మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసి, ప్రమోషన్ మీద చింతలపాలెం మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారని, ప్రజలు సహకరించాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని తిలక్ నగర్ అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఇటీవల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మందడి నాగార్జునరెడ్డిని సోమవారం కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కోలపూడి యోహాన్, మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, పెద్దలు కుడి తొట్టి ఇర్మియ, కాంతయ్య, కేశరత్నం, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

16నుండి సమ్మెకు సిద్ధం

నవతెలంగాణ- చివ్వేంల

ఈ నెల 16 నుండి రెండో ఏఎన్ఎంలు సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, రెండో ఏఎన్ఎం సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మేకల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా వైద్య అధికారి హర్షవర్ధన్ ఏఎన్ఎం లతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు చామల అశోక్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, సూర్యాపేట ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ రెండవ ఏ ఎన్ ఎం ల జిల్లా నాయకురాలు లక్ష్మి బాయి, స్వప్నా, అన్నపూర్ణ, ధనమ్మ, అరుణ, సంధ్యా, బావన,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహదాత ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నవతెలంగాణ- తుంగతుర్తి



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహానికి తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారు తన వంతు సహకారంగా 1,75,000విరాళం గౌడ సంఘం పెద్దలకు సోమవారం అందజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అడిగిన వెంటనే విరాళం అందజేసిన ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్‌కు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగౌడ సంఘ నాయకులుగుండగాని రాములు, పులుసు యాదగిరి, పులుసు వెంకట్నారాయణ, తూనికి సాయిలు, తళ్లపెల్లి యాదగిరి యాదగిరి, గుండగానీ దుర్గయ్య, గోపగాని రమేష్, గుండగానీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

సబ్బండ కులాల తరపున రాజకీయ సమరానికి సిద్ధపడుతున్న ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మండల కోఆర్డినేటర్ పేరాల శ్రీనివాస్ మహరాజ్ అన్నారు. అదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 16న బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు క్లాక్ టవర్ సెంటర్లో ధర్మసమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా ఆవిర్భావ సభ జరుగుతుందనీ అన్నారు. తెలంగాణలో 10 శాతం లేని వెలమ, రెడ్ల రాజ్యాన్ని దింపి 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల రాజ్యాన్ని నెలకొల్పేందుకే ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందన్నారు.అంతకుముందు డిఎస్పి ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఆ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ ర్యాలీతో ఘన స్వాగతం పలకనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు కొమ్ము యాకన్న, మహరాజ్, రాజు, సురేష్ మహరాజ్, ఏపూరి రామ్మూర్తి,చెవిటి వినోద్, పేరాల త్రివేణి మహరాణి తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ కార్మికులకు కనీస వేతనమివ్వాలి'

నవతెలంగాణ-నూతనకల్

మిషన్ భగీరథ కార్మికుల కనీస వేతనం పెంచాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని శిల్పకుంట్ల ప్లాంట్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి అనంతుల చంద్రయ్య గోపాల్ కూసు ఉప్పలయ్య పగిళ్ల రాజు సత్యనారాయణ రాము మహేష్ ఉదయ్ హరికృష్ణ రామకృష్ణ సంపత్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరాచార్యులు సేవలు మర్వలేనివి

●సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



ఒక మారు మూల గ్రామంలో పుట్టిన సింగరాచ్చర్యులు తెలుగు, సాంస్కృత భాష అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అన్నారు.ఆంధ్ర జ్యోతి ప్రధాన సంపాదకుడు కె.శ్రీనివాస్ తండ్రి అలహా సింగరాచ్చర్యులు(93) సోమవారం హైదరాబాద్‌లో మృతి చెందిన సందర్భంగా ఆయన భౌతికాయం పై ఆమె పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వారీ కుటుంభం సీపీఐ(ఎం)రాజకీయ నేపథ్యం ఉన్నవారని తెలిపారు. వారి అన్న లక్ష్మీనరసింహ చార్యులు సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నర్సింహ రెడ్డి దళంలో పని చేశారన్నారు. ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాల్లో పని చేసి పదన్నోతులు పొందిన ఆయన ఆలోచనలు, భావాలు ప్రజలకు దగ్గరగా ఉండేవని పేర్కొన్నారు. సింగరాచార్యులు ఆకాశవాణి లో పని చేస్తూ ఆయన చేసిన ప్రసంగాలు భవితరానికి పుస్తక రూపం లో వచ్చాయని తెలిపారు. ఆయన మార్గం లోనే చిన్న కుమారుడు శ్రీనివాస్ పత్రిక రంగంలో పని చేస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగంలో ప్రజలకు ఉపయోగ పడే రచనలు రాస్తూ పాలకులు అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు కష్టం కలిగించే ప్రతి విషయాన్ని ముక్కు సూటిగా,విమర్శ ఆయుధాలు ఎక్కు పెట్టుతారని ఆమే కొనియాడారు . ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని, వారు చూపిన నీతి వంతమైన మార్గం లో పయనించాలని అప్పుడే వారికి నిజమైన శ్రద్ధాంజలి ఘటించిన వాళ్ళం అవుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యర్రం శెట్టి పుల్లయ్య విశ్రాంత తహశీల్దార్ పాల్గొన్నారు.

స్వతంత్ర ఉద్యమ చరిత్రపై అవగాహన కల్పించాలి

నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్



స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సినిమా ప్రతి విద్యార్థి తప్పక చూసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. మొదటి రోజు జిల్లాలోని సూర్యాపేట అలంకార్ లో 250 మంది విద్యార్థులు, కోదాడ రంగా లో 530 మంది, తిరుమలగిరి మల్లీశ్వరి లో 300 మంది, హుజూర్ నగర్ సాయి బాబా లో 400 మంది విద్యార్థులు మొత్తం 1480 మంది వీక్షించారని తెలిపారు. జిల్లాలో 14వ తేదీ నుండి 24 వరకు ఉచితంగా సినిమా ప్రదర్శించ బడునని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అలాగే సాధారణ ప్రజలు కూడా వీక్షించ వచ్చునని అలాగే ప్రతి రోజు వీక్షించిన విద్యార్థుల వివరాలు తప్పక అందించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఈ సందర్భంగా సూచించారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు.

'సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



సాగర్ ప్రాజెక్టులో 518 అడుగుల నీటిమట్టం ఉన్నందున వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ పరిధిలోని నియోజకవర్గంలో లక్ష 25 వేల ఎకరాలపైన ఆయకట్టు ఉందని, ఇప్పటికే అరవై శాతం భూముల్లో బోర్లు, బావుల కింద వరి పంటలు సాగుచేశారన్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు రెండు, మూడు గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్ డ్యాం లో 500 అడుగులలోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాగర్ ఎడమ కాలువకు ఆగస్టు 4 నుండి 20 లోపు నీరు విడుదల చేశారని, నేటికీ నీటి విడుదలపై ప్రభుత్వం నుండి అధికారుల నుండి ఎటువంటి ప్రకటనలు వెలవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా సాగునీరు నిరంతరాయం కాకుండా వారబందీ పద్ధతిలోనే విడుదల చేస్తుందని, ఇప్పుడు అదే విధంగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది రైతులు వర్షాలకై ఆకాశం వైపు,సాగర్ నీటి విడుదలకై ప్రభుత్వం వైపు చూస్తున్నారన్నారు.ఈవారంలో నీరు విడుదల చేయకుంటే బోర్లు,బావులు కూడా పూర్తిగా అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొననుందన్నారు.ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే నీటి విడుదల ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయకార్మిక, సీఐటీయూ సంఘం నాయకులు పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తుమ్మకొమ్మయోన, శీలం శ్రీను, పాశం వీరబాబు, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, రేపాకుల వెంకన్న, పాశం వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, మడూరి నరసింహచారి, మీగడ రాములు, చందాల బిక్షం, సిద్దల వెంకటయ్య, గడ్డం వెంకటయ్య, ముసిని శంబయ్య, ఆవుల సైదులు, బండిగోపి, అరవింద్, నకిన బోయిన శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ సర్కిల్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ పట్టణంలోని 167 వ జాతీయ రహదారిపై, పట్టణంలోనూ రౌండ్ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే. మన్సూర్ అలీ సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో తికమక పడుతున్నారని, ఒక క్రమ పద్ధతిలో ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కాకుండా ఎవరి ఇష్టం వచ్చిన విధంగా వాళ్ళు ప్రయాణం చేయడం వల్ల ఎదురెదురు వాహనాలు ఢీకొని ప్రమాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వీటిని నివారించాలన్నారు అవసరం ఉన్న చోట డివైడర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పట్టణంలో 28 వార్డులలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా కోసం రోడ్లన్నిటిని కూడా తవ్వి నేటి కనెక్షన్లను ఇచ్చారు కానీ తిరిగి ఆ గుంటలను నెలలు గడుస్తున్న రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చలేదన్నారు. మిషన్ భగీరథ నీరు కూడా ఏ ఒక్క వార్డులో ఒక్క రోజు కూడా సక్రమంగా రావడం లేదని ఫలితంగా మున్సిపాలిటీ అయినప్పటికీ మంచినీరు కొనుక్కొని తాగాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి రోజు కూడా మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎందరో త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం

●ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ -తుంగతుర్తి



ఎందరో మహానుభావుల, సమరయోధుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యం ఇది. బానిసత్వపు సంకెళ్లను తెంచుకొని స్వేచ్ఛను పొందిన రోజు ఇది.మువ్వెన్నల రెపరెపల్లో.... కుల మతాలకు అతీతంగా ..... ప్రతి భారతీయుడి గుండె దేశభక్తితో ఉప్పొంగే రోజు... హక్కుల కోసం పోరాడి విజయం సాధించిన శుభదినం.. ఏ దేశంలోనూ లేని రీతిలో ప్రాథమిక హక్కులను,ఆదేశ సూత్రాలను, రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్య వ్యవస్థలను మనకు అందించారు. అలాగే పోరాడి సాధించుకున్న హక్కులను ఎక్కడ కాలరాసినా,వ్యవస్థలను కూలదోసినా, రాజ్యాంగాన్ని ఉల్లంఘించినా.. వాటిని నిలబెట్టుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉంది.లేదంటే దేశం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వృధా పరిచిన వాళ్ళం అవుతాం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన అభివృద్ధి జరగలేదు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుంది. సంక్షేమ పథకాల అమలులో, అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారింది. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

'మన ఐక్యతే మన బలం'

● 19న హైదరాబాద్లో ముదిరాజ్ ప్లీనరీ

నవతెలంగాణ-సూర్యాపేట



ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని మన ఐకమత్యమే మన బలమని కొట్లాడుకుంటే లోకువై పోతామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎస్ఆర్ఎన్ ఫంక్షన్ హాల్లో జరిగిన ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014కు ఎదుట ముదిరాజులను గుర్తించిన నాయకుడు లేడని 2014 తర్వాత ముదిరాజ్ మహాసభ తోనే ముదిరాజులకు గుర్తింపు లభించిందన్నారు.గుండెకు రెండుసార్లు ఆపరేషన్ అయినప్పటికీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజుల కోసం వారి హక్కుల కోసం ప్రశ్నిస్తున్నారని తెలిపారు. కులంలో ఐక్యత వచ్చినప్పుడే రాజకీయ నాయకులు మన ఇంటికి వస్తారని అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈనెల 19న హైదరాబాదులో అన్ని రాజకీయ పార్టీలకు అల్టిమేట్ ఇచ్చేందుకు ముదిరాజ్ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా పిట్టల శంకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఇంటి అచ్చమ్మ ,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామకృష్ణ లను నియమిస్తూ నియమక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి, మహిళ అధ్యక్షురాలు దండు రేణుక, జిల్లా ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య, నాయకులు ఆకుల లవకుశ, సారగండ్ల కోటయ్య, కోలా నిరంజన్, ఢిల్లీ పావని, సారగండ్ల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ నాగరాజు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనాజిపురం, దోసపహాడ్ గ్రామాల ఎంపీటీసీ గద్దల నాగరాజు కాంగ్రెస్ పార్టీలో గత కొన్నేళ్లుగా ఉంటుండగా ఆయన మరికొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి ఆయనకు పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ వెంకటనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, జగన్, వినోద్, సైదులు, విజయ్, జానీ, సత్యనారాయణ, యాదగిరి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవలు అద్భుతమని ఎంఈఓ ఛత్రూ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు నిర్వచనీయమైనవి అని, సేవలు చేయడంలో ముందుంటారని కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సహాయం అందించడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు.ఈ కార్యదర్శి జిలకర రామస్వామి చార్టర్ ప్రెసిడెంట్ కె సీతారాం రెడ్డి డిసి బి మధు పూర్వాధ్యక్షులు పి శ్రీరామ్ రెడ్డి కే శ్రీనివాసరావు పాఠశాల హెచ్ఎం వి రమేష్ లైన్స్ క్లబ్ సభ్యులు జీ సత్యనారాయణ కర్రీ సూరిబాబు గారు గంట రంగారెడ్డి లాయర్ విశ్వనాథం ఉపాధ్యాయులు ఎం సైదులు బి విజయ కే అన్నపూర్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన వాహనాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు గౌడ్ కొనుగోలు చేసిననూతన వాహనాన్ని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ప్రారంభించారు.సోమవారం హైదరాబాదులో నూతన వాహనాన్నికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి రేవంత్ రెడ్డి వాహనాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాంబాబు ని ఆయన అభినందించారు.అనంతరం రాంబాబు రేవంత్ రెడ్డికి పటేల్ రమేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా,నేరెళ్ల మధు, ముస్లిం మైనార్టీ నాయకులు సాజిత్ ఖాన్,నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఆగస్టు నెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించే కుష్టు కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి అరోగ్య సిబ్బంది కి, ఆశ కార్యకర్తలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించి వారికి యం. డి. టి. ద్వారా వైద్యం అందిచింట్లైతే కుష్టు వ్యాధి నుండీ పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఒ మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ రామచంద్ర, స్వరూప కుమారి,పల్లె దవాఖానా డాక్టర్లు, అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందజేత

నవతెలంగాణ -తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి సోమ వారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ తన వంతు సహకారంగా 1 లక్ష 75 వేల రూపాయల ను విరాళం గౌడ సంఘం పెద్దలకు అందజేశారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అడిగిన వెంటనే విరాళం అందజేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుండగానీ రాములు, పులుసు యాదగిరి, పులుసు వెంకట్నారాయణ, తునికి సాయిలు, తళ్లపెల్లి యాదగిరి యాదగిరి, గుండగానీ దుర్గయ్య, గోపగాని రమేష్, గుండగానీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన దేర్శెముల ప్రభాకర్ ,తన భార్య పద్మావతి బైక్ పై యర్రారం గ్రామం కోదాడ మండలం కి దైవ దర్శనం కోసం వెళ్లి తిరిగి తమ ఇంటికి వస్తున్నారు. రాత్రి 8 గంటల సమయంలో మండలంలోని యన్‌టీఆర్‌నగర్ వచ్చే సరికి మిర్యాలగూడ వైపు నుండి హుజూర్‌నగర్ వైపు వెళ్తున్న కారు బైకును ఢీ కొట్టింది. పద్మావతి, ప్రభాకర్ బైక్ పై నుండి కింద పడిపోయారు. వారిద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 అంబ్యులెన్స్ లో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలొచారు., అక్కడి డాక్టర్ వారిని పరిశీలించి పద్మావతి(45) చనిపోయిందని నిర్ధారించారు. ప్రభాకర్ ని మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి పంపించారు. ఇట్టి ఘటనపై వాళ్ళ కూతురు రమ్య ఫిర్యాదు మేరకు కార్ డ్రైవరు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని ఆధ్వర్యంలో పట్టణంలోని సాలార్జంగ్‌పేట్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి విద్యార్థుల సమక్షంలో నియోజకవర్గ నాయకులు బొల్లం కళ్యాణ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పట్టణంలోని 23వ వార్డులో కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపటి పద్మ, మధుసూదన్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ క్యాంపు కార్యాలయంలో వారితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ జన్మదినం సందర్భంగా పట్టణ ముస్లిం, మైనార్టీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో తులసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బొల్లం ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజాసేవలో రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజల నుండి 26 ఫిర్యాదులు స్వీకరణ

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రజల నుండి 26 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 16, గ్రామీణాభివృద్ధి 5, మున్సిపాలిటీలు 2, గిరిజన సంక్షేమం, విద్యుత్ శాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయనారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని వినతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నెలకొన్న సమస్యలపే వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో తల్లిదండ్రులు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సరోజనా రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో బోధన సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా మ్యాథ్స్, సైన్స్, హిందీ సబ్జెక్టు టీచర్ల లేరని, దీంతో పోర్షన్ సకాలంలో పూర్తి కాక విద్యార్థులు చదువులో వెనకబడి పోతున్నారన్నారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిన్నింటి స్టాన్లీ, ఆర్.హైమావతి, సరితా రాణి, సమత, ఎండి.హమీద్, వెంకటేశం, శ్రీనివాసరావు, ఎండి.గౌస్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్‌ను ప్రారంభించిన జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో నూతన బస్ షెల్టర్, క్రీడా ప్రాంగణలను సోమవారం జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థులకు క్రీడా ప్రాంగణాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, సర్పంచ్ పుష్ప ఎల్లయ్య , స్థానిక ఎంపిటిసి శివానంద్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి , భువనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, భువనగిరి బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, రచమళ్ళ సుధాకర్, గోపి నాయక్ , గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షులు సంజీవ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

హైదరాబాద్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డిని సోమవారం ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదరకంటి సురేష్ , ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు భూక్య రమేష్ నాయక్, రెడ్యానాయక్ తండ ఉప సర్పంచ్ శ్రీనివాస్, భూక్య మధు, భూక్య దేవి సింగ్ లు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్ మహేందర్ రెడ్డి కి సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

శ్రీకృష్ణ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార కేంద్రం ఆలేరుపాల సెంటర్ కు మిల్క్ అనలైజర్, కంప్యూటర్ సిస్టం కోసం బడ్జెట్ మంజూరు చేయించిన,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ని, సోమవారం ఆయన నివాసంలో ఆలేరు మున్సిపాల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యని పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు సన్మానించారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ పాల కేంద్రం చైర్మన్ సురేష్, డైరెక్టర్లు జల్లి నరసింహులు , ఎం. అశోక్, బి. సిద్ధిరాములు, బి బలరాం తదితరులు పాల్గొన్నారు .

కాందీశీకుల భూమిని వికలాంగులకు పంపిణీచేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మండలపరిధి లోని దండుమల్కాపురం గ్రామంలోని 401 ఎకరాల కాందీశీకుల భూమిని వికలాంగులకు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు అరిగె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. దండుమల్కాపురం గ్రామంలోని సర్వేనెంబర్లు 115, 123, 137, 141, 267లో గల నిషేధిత జాబితాలో ఉన్న 401 ఎకరాల కాందీశీకుల భూములను పేదరికంలో మగ్గుతున్న సామాజిక వర్గం వికలాంగులకు పంపిణీచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి రాంరెడ్డి, పాలకూరి విష్ణు, బియ్య సత్యనారాయణగౌడ్, బాతరాజు వెంకటేశ్, పోలోజు బ్రహ్మాచారి, చంద్రయ్య, లింగయ్య, అంజిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఘనంగా యూత్ 20 ఫెస్ట్

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అనంతారంలో యూత్ 20 వర్క్ షాప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, స్పోర్ట్స్ అనే అంశం పై బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారి బికె.గీతాంజలి మాట్లాడుతూ పాజిటివ్ ఆలోచలనలతోనే యువత జీవితం లో పురోగతి సాధిస్తారని తెలిపారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ధ్యానం యోగ రిలాక్సేషన్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ , చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ , వాసల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, మధుకర్, సంపత్, బాలేశ్వర్, శ్రీనివాస్, రామేశ్వర్ పాల్గొన్నారు.

పడకేసిన సమీకృత మార్కెట్ పనులు

- రెండో ఫ్లోర్‌లో ఫిల్లర్లకు 25 ఎంఎం రాడ్లు విప్పేసి ఇతర చోటికి తరలింపు
- బిల్లులు చెల్లించకపోవడమే కారణమా

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అట్టహాసంగా సమీకృత మార్కెట్ పనులు ప్రారంభించి మొదటి ఫ్లోర్ స్లాబ్ పూర్తి చేశారు. సమీకృత మార్కెట్ 2 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 48 గదులతో వెజ్,నాన్ వెజ్ మార్కెట్ కోసం ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోనే నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో సంబంధిత అధికారులు నిర్మాణ పనులకు ప్రణాళిక రూపొందించారు. 2022లో పనులు ప్రారంభించారు. 2023 ఏప్రిల్ నెలవరకు పనులు పూర్తి కావాల్సి ఉంది. పనులను హైదరాబాద్ చెందిన సిద్ధార్థ కన్‌స్ట్రక్షన్‌కు అప్పజెప్పారు. కార్మికులు బీహార్ , ఒరిస్సా రాష్ట్రాల కు చెందిన వారు వచ్చి పని చేశారు. పనులు చక చక దాదాపు పది నెలల పాటు జరిగాయి. ఇందులో బోరు ఏర్పాటు చేశారు. విద్యుత్తు లైను వేశారు, డ్రైనేజీ వాటర్ వెళ్లడానికి అండర్ గ్రౌండ్ పైపులు వేశారు. సాఫీగా సాగిన పనులు మూడు నెలల నుండి పక్కన నిలిచిపోయాయి. గత రెండు నెలల క్రితం నిలిచిపోయిన పనుల గురించి నవతెలంగాణ దినపత్రికలో కథనం వచ్చింది. ప్రస్తుతం రెండో ఫ్లోర్లో ఫిల్లర్స్ వేయడం కోసం 25 ఎంఎం, 20 ఎంఎం, 16 ఎంఎం, 12 ఎంఎం స్టీల్‌ను కట్టారు.ఫిల్లర్ల నిర్మాణం కోసం కట్టిన స్టీల్ కూడా విప్పుకొని లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారు. సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు ఆలేరు నియోజకవర్గంతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం , ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో కాంట్రాక్టర్ పనులు సిద్ధార్థ కన్ సెక్షన్ నిర్వహిస్తున్నాడు. సమీకృత మార్కెట్ ఆవరణలో కేవలం ఇసుక కంకర మిగిలి ఉన్నాయి. సమానంత డీసీఎం ట్రాక్టర్ల ద్వారా దేవరకొండకు తరలించారు. నిర్మాణ పనులు జరిగినప్పుడు దాదాపు 60 మంది కార్మికులకు ఉపాధి కలిగింది. కాంట్రాక్టర్‌కు సకాలంలో బిల్లులు అందకనే పనులు నిలిపివేసినట్లు తెలుస్తోంది.

ఇండ్లులేని పేదలకు ఇండ్లు, స్థలాలివ్వాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఇండ్లు లేని పేదలందరికీ 125 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలనిసీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ,బట్టుపల్లి అనురాధలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ భువనగిరి మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పేదలకు పంపిణీ చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులను కేటాయించికేటాయించి మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. పట్ట లోని సర్వే నెంబర్ 700 లో ఇండ్లు లేని పేదలందరికీ గత 10 సంవత్సరాల క్రితం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినారని వారందరికీ పొజిషన్ చూపించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , వనం రాజు, సిపిఎం మండల పట్టణ నాయకత్వం కొండా అశోక్, గంధమల్ల మాతయ్య, అన్నంపట్ల కృష్ణ, బందెల ఎల్లయ్య,ఎల్లంల వెంకటేష్, బర్ల వెంకటేష్ ,పాండాల మైసయ్య, నరాల చంద్రయ్య, ఎదునూరి వెంకటేష్, బుచ్చపతి బాలయ్య ,కల్లూరు నాగమణి, గంధమల్ల బాలమణి పాల్గొన్నారు.

రాజాపేట: రాజాపేట పట్టణ, మండలం లో ఇండ్ల స్థలాలివ్వాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారంతహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట నుండి రాజాపేట వెళ్లే రోడ్డును నిర్మించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కటికల రామచంద్రం, రాధమ్మ, డప్పు రాజు, పెద్ద నరసయ్య కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ :మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య ,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నల్గొండ రహదారికి అనుసంధానంగా ఉన్న మూసి బ్రిడ్జి పై పెద్ద ఎత్తున గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు ఈ నెల 31 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ ,చీర్క శ్రీశైలం రెడ్డి ,కూర శ్రీనివాస్, కల్యారి రామచందర్, మండల నాయకులు గాజుల ఆంజనేయులు, కొండే కిష్టయ్య, వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కల్యారి ముత్యాలు, మొగిలి పాక గోపాల్, కర్నకంటి యాదయ్య, కవిడే సురేష్ ,దుబ్బ లింగం ,భీమనబోయిన జంగయ్య ప్రజా సంఘాల నాయకులు రాధారపు మల్లేశం ,వేముల నాగరాజు, కొమ్ము స్వామి, ధ్యాన బోయిన యాదగిరి, దొడ్డి బిక్షపతి ,కందగట్ల సాయి రెడ్డి, గుండెపురి నరసింహ ,పిట్టల అంజయ్య, ఉంద్రాటి పాపయ్య మారబోయిన నరసింహ, దండం నర్సిరెడ్డి ,వడ్డమాని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని అన్ని గ్రామాలలో ఏండ్ల తరబడి పేరుకపోయిన ప్రజా సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సమస్యల పరిష్కరించాలని ఆపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత తాలుకా, నియోజకవర్గం అయిన రామన్నపేట మండలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా మార్చాలన్న ప్రజల కోరిక కలగానే మిగిలిపోయిందని వెంటనే వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేసి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దాల్ లాల్ బహదూర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు పలు ప్రజా సమస్యలపై ప్రభుత్వ విధానంపై పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నాయకులు బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, కందుల హనుమంతు, గొరిగె సోములు, గంటెపాక శివ కుమార్, వేముల సైదులు, గుండాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : ఏండ్లు గడుస్తున్నా, పాలకులు మారుతున్న నేటికీ మండలంలో అనేక ప్రజాసమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ,నిత్యావసర వస్తువుల ధరలు, జీఎస్టీ బారాలు ప్రజలపై మోపి మరోవైపు దేశాన్ని సంపన్నులకు దోచిపెడుతున్నారన్నారు. గృహ లక్ష్మీ పథకం సామాజిక తరగతులకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని రాజకీయ జోక్యం లేకుండా గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని గృహలక్ష్మి పథకానికి గడువు తేదీ పొడిగించాలని గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణంపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ,మండల కమిటీ నాయకులు కొక్కొండ లింగయ్య, గడ్డమీద నరసింహ, తలారి మాతయ్య, తూటి వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, పెయింటర్స్ సిఐటియు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం రాజు సంతోష్ ,కాసరబోయిన గోపాల్, మల్లయ్య శ్రీశైలం, ఎండి ఉన్నిస్ నరసింహ, రవీందర్ నాయక్ ,పల్లపు నర్సమ్మ ,శివరాత్రి శ్రీను, వరికుప్పల పోచమ్మ ,ది మహేందర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: అర్హులైన పెద్దలందరికీ వృద్ధాప్య,వితంతు పింఛన్లు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి మాట్లాడారు.ప్రభుత్వము ఎన్నికలముందు ఇచ్చినహామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రద్దు చేసిన పట్టా భూములకు వెంటనే పట్టాలు వ్వాలన్నారు. పుట్టపాక-గట్టుప్పల్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీని ఆపాలన్నారు. మండలానికి సాగునీరు అందించాలన్నారు. రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు,తుమ్మల నర్సిరెడ్డి, నాయకులు సిరగోని మారయ్య, పిట్ట రాములు,ఉప్పలపల్లి బాలకృష్ణ,జనగల నరసింహ,కడ్తాల భిక్షం,సుర్వి కృష్ణమూర్తి,జి. సుదర్శన చారి,గుండు నరసింహ, దొంతగొని అమరేందర్,చాడ నరసింహ,బొమ్మగాని శంకరయ్య,కుక్కల అంజయ్య,సురవి కిరణ్, చిలువేరు గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మండలంలో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారనిసీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి విమర్శించారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు చేయిస్తామని నేటికీ మంజూరు చేయించలేదన్నారు. పేదల వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేసి పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహసీల్దార్ రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి కూరపాటి రాములు, నాయకులు కందుకూరి నర్సింహ, దడిపెల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, నాగరాజు, మాంద్ర చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్



వలిగొండ



రామన్నపేట



రాజాపేట



తుర్కపల్లి



సంస్థాన్‌నారాయణపురం



మోత్కూరు

విద్యార్థులతో కలిసి గాంధీ సినిమాను వీక్షించిన ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పట్టణంలోని వసుంధర సినిమా టాకీసులో సోమవారం విద్యార్థుల కోసం ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను అదనపు కలెక్టర్ వీరారెడ్డి విద్యార్థులతో కలిసి కొద్దిసేపు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈరోజు నుండి ఈనెల 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈరోజు భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, మోత్కూరు, రాజపేట, యాదగిరిగుట్ట లోని 8 థియేటర్లలో 3705 మంది విద్యార్థులు వీక్షించినట్లు తెలిపారు. ఈనెల 15, 20 తేదీలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈనెల 24 వ తేదీ వరకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు తమ విద్యార్థులందరూ చిత్రాన్ని వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మండల అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

%1రైటప్: విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీచేస్తున్న దృశ్యం

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం పుడమి సంస్థ ఆధ్వర్యంలో దాత దేశగోని అంజయ్యగౌడ్ ఏర్పాటుచేసిన టై, బెల్టులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా అంజయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ.భాగ్యమ్మ, పుడమి సంస్థ జీఎం బొంగు బాదుషాగౌడ్, సుంకరి హరినాథ్, రేవల్లి మల్లేశ్, లింగాల సైదులు, పగిళ్ల రవి, చీకూరి ఈదయ్యగౌడ్, ఆలె చిరంజీవి, దేశగోని రాజు, ఇట్టగోని విఘ్నేశ్, నారగోని శంకర్, దేశగోని మదన్, మోహిన్, రామ్‌చరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బీజేపీకి బుద్ధి చెప్పాల్సిందే

- జమతే ఉల్మహీద్ రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు నిచ్చిన వక్తలు



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం మైనార్టీ,కాంగ్రెస్,సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు అన్నారు.సోమవారం ముస్లిం మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జమతే ఉల్మహేద్ రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు.దేశ స్వాతంత్ర ఉద్యమంలో సబండ వర్గాల ప్రజలతో పాటు ముస్లిం మైనార్టీలు భాగస్వాములు అయ్యారన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజల మీద జరుగుతున్న దాడులు దౌర్జన్యాల గురించి విద్యావంతులు,మేధావులు, యువకులు ఆలోచించాలన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ మతతత్వ చర్యలకు పాల్పడుతుందన్నారు. మతోన్మాదం ముసుగులో దేశంలో అశాంతిని నెలకొల్పుతోందన్నారు.లౌకిక భారతదేశాన్ని మత రాజ్యాంగ మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు.రాజ్యాంగానికి విరుద్ధ పాలన చేస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాసనేత,జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, సీపీఐ(ఎం)జిల్లా నాయకులు దోనూరు నర్సిరెడ్డి,మండల నాయకులు సిలువేరు గాలయ్య,సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య,మైనార్టీ,పలు పార్టీల నాయకులు ఎస్.కే బడే సాబ్,మౌలానా,జబర్,ఆమాన్, ముస్తఫా ఖాన్,మైలారం రాములు,బైకని నరేందర్,అందే నరేష్,అబ్బు,వాజిద్,రతిపల్లి యాదయ్య,చిలువేరి కృష్ణ,ఎండి యూసుఫ్, ఇల్లాస్,మైలారం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధేలక్ష్యం

- రూ.2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు రూ.65 లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను కూడా పూర్తి చేస్తున్నామన్నారు.నారాయణపురం గ్రామంలో రూ.2 కోట్లల తో సీసీ రోడ్ల నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు.పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి కి చెందిన పది మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్లో చేరారు.అనంతరం సీఎం సహాయం నిధి నుండి మంజూరైన రూ.6 లక్షల చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద లబ్దిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, పిఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జక్కిడి యాదిరెడ్డి,టిఆర్ఎస్ నాయకులు కత్తుల లక్ష్మయ్య,లారీ బిక్షం,సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య ,పల్లె గోవర్ధన్ రెడ్డి,జక్కడి ధనవంత్ రెడ్డి,ఎడ్ల సత్తయ్య, బాకారం వెంకటేష్,సోమనబోయిన చంద్రశేఖర్,గోని చిరంజీవి, సంద శ్రీకాంత్,నీళ్ల లింగస్వామి,కిరణ్,సందీప్,ఆంజనేయులు,చింతల వెంకటేష్ పాల్గొన్నారు.

మహా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆయన్స్ భార్గవ్ సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా రక్తదాన శిబిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా 141 మంది విద్యార్థులు, యువకులు పాల్గొని రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడినవారవుతారన్నారు. ట్రస్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, ట్రస్టు ఛైర్మన్ బోదుల మురళి, సిరికొండ రామ్, తాడూరి పరమేష్, దొడ్డి గణేష్, గోల్డ్ మాన్ సామ్రాట్ వకాడే, రిజ్వాన్, శ్రీకాంత్‌రెడ్డి, తరుణ్, మున్న, భరత్, నాగరాజు, సాగర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తమ కూతురిని ప్రేమ పేరుతో వంచిచి మోసం చేసి తన చావు కారణమైన ఆలేరు పట్టణ పరిధిలోని బహదూర్ పేట కి చెందిన కూళ్ల శ్రీధర్ ని, వెంటనే రిమాండ్ పంపించి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మృతురాలి తల్లిదండ్రులు జెట్ట వెంకటేష్ మంజుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కూతురు జరిగిన అన్యాయం మరో కూతురికి జరగకూడదని, కూతురు మరణానికి కారణమైన కుల్ల శ్రీధర్ ను కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని వారు కోరారు. న్యాయం జరగలేని ఎడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. పోలీసు అధికారుల మీద చట్టం మీద నమ్మకం ఉందని తెలిపారు. ఇప్పటికైనా నిందితున్ని రిమాండ్ చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు జెట్ట బాల నర్సయ్య , జెట్ట బాలస్వామి, జెట్టా మహేష్, కర్రే బాలయ్య,కర్రే నర్సమ్మ , శ్రావణి ,రాజు , కర్రే లచ్చమ్మ జెట్టా బాను, జెట్టా మదు,జెట్టా దినేష్, కర్రే యాదగిరి ,స్వరూప, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చేనేత వారోత్సవాలు

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

మండలంలోని దామెర గ్రామపంచాయతీ శివారు బాలాజీ ఫంక్షన్ హాల్ లో సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా చేనేత శాఖ ఆధ్వర్యంలో చేనేత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులకు 75 సంవత్సరాల వరకు చేనేత పింఛన్, చేనేత రుణమాఫీ పథకాలను చేనేత కుటుంబాలకు ఉపయోగపడుతుందని తెలిపారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన వివిధ రకాల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం,జిల్లా చేనేత ఏడి విద్యాసాగర్,చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం,చేనేత సహకార సంఘాల అధ్యక్షులు కందగట్ల బిక్షపతి,డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, నారాయణపురం జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లందరినీ బేషరతుగా రెగ్యులరేషన్ చేసి, హేతుబద్ధంగా లేని నోటిఫికేషన్ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఏఎన్ఎం యూనియన్ గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంరాష్ట్ర వ్యాప్తంగా (ఏఐటీయూసీ ఆధ్వర్యంలో) 2వ ఏఎన్ఎం చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన దీక్షకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం ల యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 తేదీ నుండి నిరవధిక సమ్మెను చేయనున్నట్లు సచివాలయాన్ని ముట్టడించనున్నట్లుతెలిపారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగవ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టినా అసెంబ్లీలో గౌరవ సభ్యులు రెండవ ఏఎన్ఎం గురించి మాట్లాడినా కానీ ఇంతవరకు ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు తదితరులు మద్దతు తెలిపారు, 2వ ఏఎన్ఎం లు ధనమ్మ, నీలిమ, మంగా, జయశ్రీ, విజయ కృష్ణవేణి పాల్గొన్నారు.

జాతీయ జెండాలు పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటికి జాతీయ జెండాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్యలు మాట్లాడారు. ఎందరో స్వాతంత్ర పోరాట వీరుల త్యాగ ఫలితమే ఈ స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు, ఆర్‌పి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణంలో సోమవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ మొరిగాడి మాదవి వెంకటేష్ స్థానికులకు బహదూర్ పేట రోడ్డు వద్ద జాతీయ జెండా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది స్థానికులుపాల్గొన్నారు.

మాస శివరాత్రి సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలోనీ శ్రీ పంచతనయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో శివ స్వాముల ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా గ్రామంలో శివమలధారణ చేస్తూ, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల మాస శివరాత్రి సందర్భంగా గ్రామ పెద్దలు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు రాగీరు బాలరాజు గౌడ్, భూష బోయిన నరసింహ, నల్ల మాస బాలరాజు, గ్రామ పెద్దలు చిరిక సుదర్శన్ రెడ్డి, గుండు ఉపేందర్ రెడ్డి, బలుగూరి మధుకర్ రెడ్డి, గడసందుల రవీందర్, పాక లక్ష్మీనారాయణ, పాక మహేష్, గడసందల అంజయ్య, వడ్డెబోయిన అశోక్, భూష బోయిన రాజు, చంద్రయ్య, నరసింహ, దుర్గాప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

నవతెలంగాణ - భువనగిరి రూరల్

మండలంలోని అనాజీపురం గ్రామంలో సోమవారం పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ (సిపిఎం నాయకురాలు)ఎదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ లు ప్రారంభించి, మాట్లాడారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ ఎదునూరి నరేష్, పసు వైద్య అధికారి ప్రత్యూష, డాక్టర్ జాకీర్ హుస్సేన్ , గ్రామ రైతులు ముద్రబోయిన శ్రీశైలం, గంగనబోయిన బాల నరసింహ లు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణా మందుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ కొండెం మనమ్మ పశు వైద్య పశు గణాంక అధికారి శ్రీనివాస్, వరలక్ష్మి, గోపాలమిత్ర అశోక్ ,మహేష్ రైతులు మధు రెడ్డి ,మామిడాల అంజయ్య ,పిక్క నాగేష్ ,ఐలయ్య, నిడిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంజమ్మకు నివాళి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని వేములకొండకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పులిపలుపుల రాములు మాతృమూర్తి పులిపలుపుల అంజమ్మ సోమవారం మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పాల్గొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో గోద శ్రీనివాస్, తుమ్మల యుగేందర్ రెడ్డి,పబ్బు శ్రీను, మునుకుంట్ల వెంకటేష్, తంటం లక్ష్మయ్య, ఎస్.కె రసూల్, వెంకటేష్, లక్ష్మయ్య,రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కర్రే స్వామి ప్రమాదవశాత్తు ఇంటి పై నుండి కిందపడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పరామర్శించి, ఏజేఆర్ ఫౌండేషన్ తరపున రూ.25వేల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అడొస్తున్నాడని భర్తను హత్య చేసిన భార్య

- హత్యలో ప్రియుడు, మేనల్లుడీ భాగస్వామ్యం
- వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేశ్‌చంద్ర



నవతెలంగాణ - భువనగిరి.

వివాహేతర సంబంధానికి అడొస్తున్నాడని భర్తను ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి అంతమొందించిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిందని డీసీపీ రాజేశ్‌చంద్ర తెలిపారు. సోమవారం భువనగిరిజిల్లాకేంద్రంలో తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్య వివరాలను ఆన వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన సల్ల సైదులు (35) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సైదులుకు శాలిగౌరారం మండలం గురజాల గ్రామానికి చెందిన ధనలక్ష్మితో 12 ఏండ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. మూడు సంవత్సరాలుగా ధనలక్ష్మి అదే గ్రామానికి చెందిన ఎడ్ల నవీన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుందన్నారు. ధనలక్ష్మీ తన పై అనుమానం వచ్చి వేధిస్తున్నాడని సైదులును అంతమొందించాలని నిర్ణయించుకొని నవీన్‌ను కోరిందని తెలిపారు. పథకం ప్రకారం ఈనెల 10న ధనలక్ష్మి అమ్మగారిల్లు అయిన గురజాలకు బోనాల పండుగ కోసం వెళ్లింది. భర్త సైదులు బోనాల పండుగకు వెళ్లడంతో ఎడ్ల నవీన్ సైదులును మద్యం తాగడానికి తీసుకొని వెళ్ళాడు. సొంత మేనల్లుడైన తాటిపాముల స్వామి నవీన్ సహాయంతో సైదులును చంపడానికి పథకం వేసి ఆటోలో ఎక్కించుకొని అమ్మనబోలు తీసుకెళ్లి అక్కడ సైదులుకు ఎడ్ల నవీన్, తాటిపాముల స్వామి ఇద్దరు మద్యం తాగించారు. సైదులు అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత ఆటో స్టార్ట్ చేసి తాడుతో సైదులు మెడకు కట్టి గట్టిగా బిగించారు. తర్వాత ఆటోను మోత్కూరు మండలం పొడిచేడు దగ్గర వున్న మూసినది బ్రిడ్జి పక్కన మట్టి రోడ్డులోకి తీసుకెళ్లి సైదులును కిందపడవేసి శ్వాస వుందో లేదో అని చూసి మరోసారి ఇద్దరూ కలిసి చెరొక వైపు తాడుతో గొంతును గట్టిగా బిగించి చంపేశారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో నేరస్తులు ఎడ్ల నవీన్, తాటిపాముల స్వామి ఆటో ఏపీ 24 టీవీ 7074 నెంబర్‌గల ఆటోలో హైదరాబాద్ పారిపోతుండగా అనాజీపురం వద్ద పట్టుకున్నారు. నవీన్, స్వామి నిజం ఒప్పుకోగా సల్ల ధనలక్ష్మిని తన తల్లిగారింటి వద్ద గురజాలలో ఉండగా పట్టుకొని వారి నుంచి హత్య కు ఉపయోగించిన తాడు, ఆటో, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అ రిమాండ్ తరలించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ రవికుమార్, చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య, రామన్నపేట సీఐ మోతి రాం, మోత్కూర్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో పల్లె దవాఖాన భవనాలు సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కర్నన్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో పల్లె దవాఖానా లు,జి.పి. భవనాలు నిర్మాణం పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో 164 పల్లె దవాఖాన భవనాలు మంజూరు చేయగా 140పంచాయతీ రాజ్ శాఖ,24 వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టి నట్లు తెలిపారు.పి. ఆర్.ఇంజనీరింగ్ ద్వారా మొదటి దశ లో 60 కు గాను 40 భవనాలు వివిధ దశల లో నిర్మాణంలో ఉన్నట్లు,18 భవనాలకు భూ సమస్య వుందని,రెండవ దశ లో 80 భవనాలకు భూ కేటాయింపు చేయాలని అధికారులు తెలుపగా అదనపు కలెక్టర్(రెవెన్యూ),ఆర్డీఓలు భూ కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 24 చేపట్టగా 7 పూర్తి చేసినట్లు, ఒకటి భూ సమస్య వుందని అధికారులు వివరించారు.జీపీ భవనాలు మంజూరు చేసిన వాటికి గ్రౌండింగ్ చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పిఆర్ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో 242 జి.పి.భవనాలు మంజూరు చేయగా 9 పూర్తి చేసినట్లు 40 చోట్ల భూ సమస్య వుందని తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్, జడ్పి సిఈఓ.ప్రేమ్ కరణ్ రెడ్డి, పిఆర్ఎస్ఈజెబి.ఎన్.ప్రకాష్, డియంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు, డిపిఓ. విష్ణు వర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికలలో గెలిపిస్తామని భువనగిరి మండలంలో గ్రామ శాఖ అధ్యక్షుల ,మండల కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలో ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎంతోమంది వస్తు పోతూ ఉంటారని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఏదో ఒక రోజు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు.ఈ సందర్భంగా మండలంలోని 34 గ్రామ శాఖ అధ్యక్షులకు మరియు మండల కార్యవర్గానికి భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం సమక్షంలో వారికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లందాసు ఆదినారాయణ ఎడ్ల శ్రీనివాసు, కోట మహేందర్ , చుక్క స్వామి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు చిన్న బత్తిని స్వరూపారని, మండల అధ్యక్షురాలు పిట్టల రజిత నల్ల లహరి, వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్, ఎన్ ఎస్ సి ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, చిన్నం శ్రీనివాస్, ఒరుగంటి ఆంజనేయులు, పిట్టల వెంకటేశం, గంగాదేవి రవి ,మచ్చ పాండు, తుమ్మేటి వెంకటేశం, స్వామి, ఎదు మేకల మహేష్ ,విటల్ వెంకటేశం, ఎర్ర మహేష్ ఐలయ్య బాలయ్య వెంకటేశం లు పాల్గొన్నారు.



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు 20 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి/భువనగిరిరూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు 20 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని,కనీస వేతనం 26 వేలు చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలోనిర్వహించారు..అనంతరం అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు పాత పద్ధతిలో 45 జిఓ ద్వారా వేతనాలు ఇస్తున్నారని, ప్రాజెక్ట్ ల నిర్మాణంలో పనిచేసేవారికి వర్తించే జి ఓ లను అమలు చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.జిఓ నెం 60 ద్వారా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు ,కుమార స్వామి,ఎస్ జంగయ్య నాయకులు రమేష్,పి ప్రశాంత్ , క్రిష్ణ,యాదగిరి, ప్రసాద్ పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని రాస్తారోకో

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావుపూలే చౌరస్తాలో రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, సుదగాని పాండు, కారుపోతుల వెంకన్న, దామరోజు సత్యనారాయణచారి, ఉయ్యాల అంజయ్య, అవిశెట్టి సుధాకర్, ఎడ్ల శ్రీను, పట్వారి అంజయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



యువకులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

యువకులు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ నునావత్ అశోక్ నాయక్ అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సోమవారం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ యువకులకు క్రీడ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువత క్రీడలతో శరీరక ధృఢత్వం పెంపొందించుకోవాలన్నారు.అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి,రెండవ బహుమతి నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ శేఖర్ నాయక్, కుమార్ నాయక్, యువకులు లాల్ సింగ్, గణేష్ నాయక్, సుధాకర్, సుధాకర్, రాజేందర్, భానోత్ గాంధీ, కిషన్ నాయక్, తదితర యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకురాలి మృతి పట్ల సంతాపం

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు బుంగ వజ్రమ్మ (60) మృతి పట్ల బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి సంతాపం తెలిపారు. సోమవారం ఆమె భౌతికకాయాన్నిసందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి అంత్యక్రియలకు వెళ్లిన వజ్రమ్మ మనోవేదనతో గుండెపోటుకు గురై చనిపోవడం బాధాకరమని, పార్టీలో ఆమె చురుకైన కార్యకర్తగా పని చేశారని, ఆమె మృతి తీరని లోటన్నారు. కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కుర్మిళ్ల రమేష్, మర్రి ఆనందం, కట్ట ఇంద్రజ్యోతి, కుర్మిల్ల యాదగిరి, లోడె శ్రీను, గుంటి ఆనందం, గుంటి రమేష్, గుంటి రామనర్సయ్య, కుర్మిల్ల మత్స్యగిరి, బొమ్మగాని నరేష్, ఇబ్రహీం, రమేష్, మత్స్యగిరి తదితరులు ఉన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ వంగాల శ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు .ప్రభుత్వం అన్ని కులాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు .ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,కెసిఆర్ కిట్టు, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, అమ్మ ఒడి, 24 గంటల కరెంటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్రెడ్డి సహకారంతో గ్రామానికి గౌడ సంఘం భవన నిర్మాణానికి 4 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. అదేవిధంగా పీర్ల కొట్టానికి 500000, పెద్ద రోడ్డు కమాను నుండి ఊరి లోపలికి బీటీ రోడ్డు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తొందరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి నరేందర్ ,నాయకులు తిప్పపల్లి తామస్ ,బండి రాజు, వంగాల బాలయ్య ,పాండరి ,రాములు, ఆంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్‌స్థాయి సమావేశాలు

నవ తెలంగాణ - రాజాపేట

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు రఘునాథపురం, చల్లూరు, బసంతపురం, నెమిలె గ్రామాల్లో బీజేపీ బూత్ స్థాయి నాయకులతో, శక్తి కేంద్రం ఇన్చార్జిలతో సోమవారం ఆ పార్టీనాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ , పడాల శ్రీనివాస్ , రాజపేట మండల బి.జె.పి అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి , జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా మహిళ మెర్చా ప్రధాన కార్యదర్శి మాధూరి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్ , గుజ్జ రామచంద్రం , నర్సింగ్ రావు, మేకల మమత రమేష్ , బింగి శ్రీనివాస్ , బూరుగు శేఖర్ రెడ్డి , పెంటా నాగరాజు , భీమగాని శివ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

లక్ష ఆర్థిక సహాయం సీఎం దార్శనికతకు నిదర్శనం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కెసిఆర్ దార్షనికతకు నిదర్శమని, సమాజంలోని సంబండ వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ సహాయం తోడ్పడుతుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో 300 మందికి బీసీ బందు ఒక లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని చక్కటి పథకాన్ని ప్రవేశపెట్టి వెనుకబడిన వర్గాల వారికి చేయూత అందించారని కొనియాడారు. ఇప్పటికే రైతుబంధు ద్వారా 60 శాతం మంది వెనుకబడిన వర్గాల వారు లబ్ధి పొందుతున్నారని, లక్ష రూపాయల రుణమాఫీ ద్వారా చాలామంది వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి, కనగల్ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రేషన్ షాప్‌ల తనిఖీ

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నార్కట్ పల్లి, జీ. కవిత 2322007, గోపులాయిపల్లి. జీ. గణేష్ 2322013 గ్రామాల్లో ఉన్న రేషన్ షాపులను కేంద్ర ఎఫ్సీఐ బృందం.సోమవారం సందర్శించి. పరిశీలించారు. పిడిఎఫ్ బియ్యం పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు ఆయా రేషన్ షాపుల్లో నిలువ ఉన్న బస్తాల నుంచి . బియ్యం నమూనాలను సేకరించి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ చోప్రా మండల గిర్దావర్, తరుణ్ పాల్గొన్నారు.

రాఘవపురంలో బోనాలు ఎత్తిన మహిళలు

నవతెలంగాణ -మోతే

చేలు పొలాలు సస్యశ్యామలముగా కళకళలాడాలని ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో భక్తులు బోనాలు ఎత్తారు.డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపుగా బోనాలతో మహిళలు ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులు కొబ్బరికాయలు కోడిపుంజులు బోనాలు చెల్లించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుండాల గంగులు రాఘవపురం ఎక్స్ రోడ్డు సర్పంచి మామిడి స్వాతి నాగర్జున ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి ,రెండు గ్రామాల టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నిమ్మల ఎల్లారెడ్డి, కారింగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మట్టిపల్లి రామ్మలు, బట్టి పెల్లి నాగ మల్లయ్య, సిరికొండ పిఎసిఎస్ డైరెక్టర్లు పజ్జూరి రాములు, వీరబోయిన లింగయ్య, మాజీ సర్పంచి దూషర్ల సోమయ్య పాల్గొన్నారు.

ప్రజల కోసం ఒకరు..కుటుంబం కోసం మరొకరు

నవతెలంగాణ- తుంగతుర్తి

ప్రజల కోసం ఒకరు,కుటుంబం కోసం మరొకరు శ్రమిస్తూనే.... ఒకరి ఆశయాలకు మరొకరు అండగా నిలిచి,ఆదర్శ దంపతులకు అసలైన నిర్వచనం ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కమలా దంపతులు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండగాని కిరణ్ అన్నారు. సోమవారం వారి పెండ్లి రోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించి మాట్లాడారు.ఈ మేరకు ఎమ్మెల్యే దంపతులు ఆది దంపతుల్లా, కలకాలం సుఖ సంతోషాలతో విరసిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గౌడ సంఘం నాయకులు గుండగాని రాములు గౌడ్ ,పులుసు యాదగిరి, తునికి సాయిలు,తాళ్లపల్లి సత్యనారాయణ, గోపగాని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కేమిడి శ్రీశైలంకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి అందజేశారు. శ్రీశైలం గుండెపోటుకు గురై ఆపరేషన్ చేయించుకోగా అతను నిరుపేద కావడంతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా ప్రత్యేక చొరవతో ఎంపీ వెంకట్ రెడ్డి సీఎం సహాయ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేమిడి చిన్నరమేష్, వార్డు మెంబర్ బుశిపాక శ్రీను, శాగంటి సైదులు, కేమిడి సైదులు, రాములు, చేబెల్లి బీరయ్య, రమేష్, భిక్షం, తొంట నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా శత రుద్రాభిషేకం.

చివ్వేంల : అధికశ్రావణమాస శివరాత్రి సందర్భంగా మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయప్రాంగణంలో శ్రీఉమామహేశ్వరస్వామివారికి శతరుద్రాభిషేకం బ్రహ్మశ్రీ మనోహరశర్మ, గురునాథశాస్త్రి ,కొమ్మాభట్ల శరత్ శర్మ(ఖమ్మం),మునగలేటి ఫణికుమారశర్మ(కోదాడ) మొదలగు పదకొండుమంది బ్రాహ్మణోత్తములు పదకొండుసారు మహారుద్రాభిషేకం చేశారు .ఈ కార్యక్రమం లో ఆలయకమిటీ సభ్యులు డా.రామయ్య,కృష్ణకుమార్ పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్స్‌పై అవగాహన

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో ఈవీఎం, వివి ప్యాట్స్ పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ హాజరై, మాట్లాడారు. ఎన్నికలలో ఓటు వేసే విధానం ఈవీఎం పనితీరు, వివి ప్యాట్ లను ఎంపీపీ పరిశీలించారు. ఎన్నికలపై ఓటర్లకు అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు నరాల వెంకటస్వామి యాదవ్, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 370వ రోజుకు చేరింది. ఈ దీక్షకి గుర్రం సిద్ధిరాములు, బింగిరమేష్, చెన్నజాపర్, నర్సింహులు, లోకమల్లేషం, వినయ్, చల్లురిచిన్నపోచయ్య, దుడుకబలాజి, బల్లనరహరి, కటకంనగేష్, కటకంశివ, శ్యామలాభాస్కర్, కటకంగణేష్, గణపురంనర్సింహులు, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



గుంతలో పడిన కారు

నవతెలంగాణ-చండూర్

స్థానిక మున్సిపల్ కేంద్రంలో చౌరస్తాలో సోమవారం ప్రధాన రహదారిని అనుకుని ఉన్న గుంతలో ఒక కొత్త కారు అదుపుతప్పి దిగబడ్డది. దీంతో అక్కడున్న కొందరు వ్యక్తులతో సహాయంతో కారును పైకి లేపి రోడ్డుమీదకి తీసుకొచ్చారు. దీంతో స్వల్పంగా గిరకపోయినట్లు కార్ డ్రైవరు తెలిపారు. ఇవేవీ మున్సిపల్ రోడ్డు అంటూ మున్సిపల్ ప్రజలు అవాకాయ్ చూస్తున్నారు. ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు గుంతలో పడిన సంఘటనలు ఉన్నాయి. మూడు సంవత్సరాలుగా గుంత అలానే ఉండిపోయింది. రోడ్డు మరమత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే, మంత్రి జగదీశ్‌రెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్ చూసినప్పటికీ కూడా ఇలాంటి మరమ్మత్తులు కాలేదు. చివరకు గుంతలో పడి గాయాలైన పట్టించుకోరా అని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ పట్ల యువత ఉద్యమించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిరుమలేష్ మాదిగ

నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు మాదిగ యువత ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ అన్నారు. సోమవారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ఈనెల 17న మర్రిగూడ మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో జరిగే జిల్లా మహాసభను జయంప్రదం చేయాలని కోరుతూ ఆయన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై 17న మర్రిగూడలో జరిగే జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ, వడ్డే రంజిత్ మాదిగ, రవి మాదిగ, చెక్క సురేష్, చెక్క శేకర్, జిల్లానర్సింహ, జిల్లా రమేష్, సుధాకర్, జిల్లా కృష్ణ మాదిగ, ఎలీషా, మనోజ్, బుషిపాక నరేష్ మాదిగ, అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాములమ్మకు నివాళులు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి తల్లి చిట్యాల రాములమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి శివన్నగూడ గ్రామానికి వెళ్లి రాములమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, శివన్నగూడ ఎంపీటీసీ మమత గోపాల్, అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్, నామాపూరం, ఎంపీటీసీ సరిత నగేష్, ఉపసర్పంచ్ మమత నరసింహ, జంగిలి రవి, పందుల పాండు గౌడ్, సుంకరి యాదయ్య, ఆకారపు శ్రీను తదితరులు ఉన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పేపల్లి కాశయ్య, జిల్లా అధ్యక్షుడు పోలే రవి అన్నారు. సోమవారం వారు పట్టణంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు అధిక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నరసింహ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆవిర్భవ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవ సభను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ అడవిదేవులపల్లి మండల నాయకులు బొల్లెపల్లి చిన్ని మహారాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంబంద కులాల తరపున రాజకీయ సమరానికి సిద్ధమవుతున్న జిల్లా ఆవిర్భవ సభ మంగళవారం నల్లగొండ క్లాక్ టవర్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అడవిదేవులపల్లి మండల నాయకులు బొల్లెపల్లి చిన్ని మహారాజ్, సైదులు మహారాజ్, దేవేందర్, మల్లికార్జున, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి తహసీల్దార్‌గా శ్రీనివాస శర్మ

నవతెలంగాణ-వేములపల్లి

మండల తహసీల్దార్‌గా శ్రీనివాస్ శర్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల దృష్ట్యా చేపట్టిన బదిలీల్లో భాగంగా స్థానిక తహసీల్దార్ వెంకటేశం బదిలీ అయ్యారు. చండూర్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస శర్మ వేములపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తానని, తన వంతు కృషి చేస్తానన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈనెల 17వ తేదీన చలో మర్రిగూడ జిల్లా స్థాయి సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున్, పోతం సహదేవులు అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో చలో మర్రిగూడ కార్యక్రమం సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం మాదిగలు అందరూ ఏకం కావాలన్నారు. ఈ సదస్సుకు వివిధ మండలాల గ్రామాల నుంచి కూడా మాదిగలు అందరు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను, గడ్డం శ్రీరాములు, చింతకుంట్ల మండల ఇన్‌చార్జి ఎం. పెద్దయ్య, ఎఆర్.అంకిరి, నాగరాజు, మారేపల్లి గిరి, అందుగుల తిరుపతయ్య, పంది వెంకటయ్య, విజయ్, పంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యలక్ష్మి భోజనాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్కట్‌పల్లి పరిధిలోగల మాధవ ఎడవల్లి పోతినేనిపల్లి గ్రామాల్లో ఉన్న గర్భిణీలకు ఆరోగ్య సూత్రాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక వైద్యాధికారి రామకృష్ణ సోమవారం శిక్షణ ఇచ్చారు. అనంతరం గర్భిణీలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత, బడుగు శ్రీరాములు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు దేవేంద్ర, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

● కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నేడు పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు పై పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వ రావు, అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ లతో, ఇతర శాఖల అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరిస్తానని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ముఖ్య అతిథి ప్రసంగం, 11.40 గంటలకు బాల, బాలికల చే సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటలకు ఆస్తుల పంపిణీ, 12.15 గంటలకు ప్రశంసా పత్రాల పంపిణీ, 12.30 గంటలకు జాతీయ గీతాలాపన వుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ప్రగతిపై ఏర్పాటు చేయనున్న శకటాలు, స్టాల్స్ పై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు చేశారు. వేడుకలను తిలకించడానికి వచ్చే అతిథులు, ప్రజల కోసం ఘనంగా ఏర్పాట్లు చేయాలని త్రాగునీరు, సీటింగ్, మైక్ సెట్, ఏర్పాట్లు చేసి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఆయన అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనవడి పేరిట పట్టా చేసేందుకు వచ్చి తనువు చాలించిన తాత

నవతెలంగాణ-మునుగోడు

మనవడి పేరిట పట్టా చేసేందుకు వచ్చి తాత తనువు చాలించిన సంఘటన సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన మహేశ్వరం పెద్ద నరసింహ(80) తన పేరు మీద ఉన్న 32 గుంటల భూమిని తన పెద్ద కొడుకు కొడుకు అయిన నరసింహ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసేందుకు ఇప్పర్తి గ్రామం నుండి మునుగోడు తహసీల్దార్ కార్యాలయానికి ఆటోలో వచ్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేసేందుకు రిజిస్ట్రార్ దగ్గరికి వెళ్లే సమయంలో నరసింహ స్పృహ కోల్పోయాడు. ఆ విషయాన్ని గమనించిన సబ్ రిజిస్ట్రర్ అధికారి వృద్ధుడు నరసింహను ఆసుపత్రికి తరలించమని తన కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లడంతో వైద్యులు పరీక్ష నిర్వహించి నరసింహ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-చండూర్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ప్రజా చైతన్య యాత్ర చండూరు మండల పరిధిలోని నేర్మట, కొండాపురం, పుల్లెంల, గ్రామాలతోపాటు ఇడికుడ గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడిగిరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బురకల బిక్షమయ్యగౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గండు వెంకటగౌడ్, మాజీ సర్పంచ్ సత్తిరెడ్డి, నందికొండ రమణారెడ్డి, నందికొండ పాపిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బురకల దశరథ, కాంగ్రెస్ పార్టీ నేర్మట గ్రామ శాఖ అధ్యక్షులు మాడుగుల నరసింహ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణలక్ష్మీ'భరోసా

నవతెలంగాణ-దేవరకొండ



కళ్యాణ లక్ష్మీ పేదలకు వరమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 117 మందికి రూ.1.17కోట్లు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీ యాన్‌రెడ్డి, ఇద్దయ్య, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మాచర్ల అంజయ్య, కడారీ తిరుపతయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవలందించడమే కేవీఎస్ దేషన్ లక్ష్యం

నవతెలంగాణ-చండూర్

నిరుపేదలకు సేవాలందించడమే కేవీఎస్ దేషన్ లక్ష్యమని కేవీఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ అన్నారు. గట్టుప్పల్‌లో కేవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ఉన్న నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు హైదరాబాద్ యశోద హస్పిటల్ వారి సౌజన్యముతో నిర్వహించమన్నారు. సుమారు 600 మంది వైద్య శిబిరం లో పాల్గొని సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎస్పై ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ లావణ్య, గ్రామ సర్పంచ్ కుమారి ఈడం రోజా, మండల అధ్యక్షులు ఈడం కైలాసం, విద్యార్థి నాయకులు బొమ్మరబోయిన రాజు, ఫౌండేషన్ నిర్వాహకులు మాదగాని వెంకటేష్ గౌడ్, రమాశంకర్, చేరుపల్లి రమేష్, బరిగెల కృష్ణయ్య, ఖమ్మం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

3 న నకిరేకల్‌లో ముత్యాలమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహణ కోసం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెప్టెంబరు 3న పండుగ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, ముత్యాలమ్మ గుడి చైర్మన్ నడికుడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చౌగోని సైదులు, ఉపాధ్యక్షులు యాతాకుల కిరణ్, పురపాలక పెద్దలు కందాల నారాయణరెడి తదితరులు పాల్గొన్నారు.

అజాదిక అమృత్ మహోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నకిరేకల్ మెయిన్ సెంటర్ నుండి బైపాస్ వరకు జాతీయ పతాకాలతో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, నాయకులు జిల్లా దాకయ్య వలస శ్రీనివాస్, యానాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా 2 కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్‌పల్లి పట్టణంలో ఇంటింటికి జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్. రవి మాట్లాడారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి పోస్ట్ మాస్టర్ పాపారావు, తపాలా సిబ్బంది పరమేష్, భార్గవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చండూరు

చండూరు మండల కేంద్రంలోని భారతి చంద్ర గార్డెన్ లో ఈ నెల 16న బుధవారం చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు నారాయణ, మాస్టర్ వివర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, మార్కండేయ దేవాలయ అధ్యక్షుడు రావిరాల నగేష్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. సేవాసమితికి సంబంధించి సభ్యత నమోదు కూడా ఉన్నందున తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ రాపోలు ప్రభాకర్, రాపోలు వెంకన్న, చెరుపల్లి కృష్ణ, సంగెపు శ్రీను, ఎలె సుధాకర్, ఎలె శ్రీను, రావిరాల అశోక్, చిలుకూరి విరేశం , చిట్టిపోలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.